నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 14°

రాజన్న సిరిసిల్ల

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntrajanna.com పేజీలు : 16

నెలాఖరులోగా 'మధ్యమానేరు' పూర్తవ్వాలి



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి హరీశ్‌రావు

- నిర్వాసితులందరికీ పరిహారం చెల్లించాలి
- అధికారులకు మంత్రి హరీశ్‌రావు ఆదేశం
- హైదరాబాద్‌లో ప్రాజెక్టు ప్రగతిపై సమీక్ష

16

సండే స్పెషల్ ..మధ్యపేజీలో



లోగిళ్లలో హరివిల్లు!

అతివల మునివేళ్ల లోంచి జాలువారే ముత్యాల ముగ్గులు

- సప్తవర్ణాలతో శోభిల్లే వాకిళ్లు
- తెలుగింట ముచ్చటగొలిపే రంగవల్లులు
- ముగ్గు శాస్త్రం కొత్త పుంతలు
- ఆధునికత రంగరించుకొని నయా డిజైన్లు
- సంక్రాంతి సంబురాల్లో స్పెషల్
- ప్రత్యేక పోటీలు.. అతివల ఉత్సాహం

'తీరైన సంపద ఎవరింట నుండు..

దినదినం ముగ్గున్న లోగిళ్లనుండు.. మురిపాలొలుకు ముంగిళ్లలోనా.. మూడు పువ్వులు ఆరు కాయళ్లు కాయా..' అంటూ తెలుగు లోగిళ్లలో ముగ్గు ప్రాముఖ్యతను వర్ణించాడో ఓ సినీ కవి! ఏ ముంగిలిలోనైతే నిత్యం ముగ్గు ఉంటుందో ఆ ఇంట్లో సిరిసంపదలు తులతూగుతాయని ఆయన భావన! అవును మన తెలుగిళ్లలోనే కాదు, ప్రపంచంలోని ఏ హిందువు ఇంటి వాకిలి చూసినా ముగ్గు కనిపిస్తుంది! ఇది మన పూర్వీకుల నుంచీ సంప్రదాయంగా వస్తున్నది! ఒకప్పుడు ఖగోళ శాస్త్రాన్ని విషదీకరించిన ఈ ముగ్గు, రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతున్నది! ఆధునికతను రంగరించుకొని రంగుల సింగారం ఒలకబోస్తున్నది! ముఖ్యంగా సంకురాత్రి వచ్చిదంటే లోగిళ్లలో సప్తవర్ణాల హరివిల్లు విరబూస్తుంది.!

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ



మాట్లాడుతున్న వేముల ప్రశాంత్‌రెడ్డి, వేదికపై మంత్రి తుమ్మల

15

30లోగా 'భగీరథ' బల్క్ వాటర్ ఇవ్వాలి

- 12 నుంచి అన్ని సెగ్మెంట్లలో ట్రయల్ రన్ చేపట్టాలి
- సకాలంలో ఇంట్రా విజేజ్ పనులు పూర్తవ్వాలి
- అధికారులకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశం
- మంత్రులు తుమ్మల, ఈటలతో ఎల్ఎండీలో సమీక్ష

జగదానందకారక..

16

- సంగీతామృతం కురిపించిన కళాకారులు
- నాదబ్రహ్మకు సుస్వరార్చన
- ఘనంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు
- ఆహూతులను అలరించిన సంగీత విభావరి



సంగీత విభావరి నిర్వహిస్తున్న కొరిడె నరహరి బృందం

లయబ్రహ్మ, నాదబ్రహ్మ త్యాగరాజ స్వామికి సంగీత కళాకారులు సుస్వరాల నివాళి అర్పించారు. రాజన్న సన్నిధిలో శనివారం ఘనంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో సంగీత విద్వాంసుల స్వరార్చనలు శ్రోతలను మైమరపింపజేశాయి.

-వేములవాడ కల్చరల్



లావణ్యకు అభినందనలు తెలుపుతున్న ఎంపీపీ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు



లావణ్యకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి

- ఉప ఎన్నిక ఏకగ్రీవం
- ధ్రువీకరణ పత్రాన్ని అందజేసిన ఎన్నికల అధికారి

అంకుసాపూర్ ఎంపీటీసీగా లావణ్య

సిరిసిల్ల రూరల్ :
సిరిసిల్ల మండల పరిషత్‌లోని అంకుసాపూర్ ఎంపీటీసీ ఉప ఎన్నిక ఏకగ్రీవమైంది. తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ ఎంపీటీసీ సాడ శంకర్ 2016లో జూన్ 16న ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఉప ఎన్నిక కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గత డిసెంబర్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు నామినేషన్లను స్వీకరించారు. కాగా ఎంపీటీసీ అభ్యర్థిగా శంకర్ భార్య లావణ్యను టీఆర్ఎస్ తరపున బరిలో దింపారు. లావణ్య రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఒకే అభ్యర్థి నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవ ఎన్నిక అనివార్యమైంది. జనవరి 6న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ సమయం ఉండడంతో, ఆ తర్వాత లావణ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యప్రకాశ్ ప్రకటించారు. అనంతరం ఆమెకుధ్రువీకరణపత్రాన్ని అందజేశారు. వెంట ఎంపీపీ జూపల్లి శ్రీలత, వైస్ ఎంపీపీ కోడూరి భాస్కర్‌గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకారపు రవీందర్, జూపల్లి శ్రీనాథరావు, పుర్మాణి రాంలింగారెడ్డి, సర్పంచులు అ ర్కుటి మహేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ సత్తురాంరెడ్డి, డైరెక్టర్ మిట్టపల్లి జవహర్‌రెడ్డి, కురుమ రాజయ్య, సావనపల్లి బాలయ్య, పర్శరాములు, పడిగెలరాజు, లక్ష్మారెడ్డి, గుగ్గిల్ల అంజయ్య, బండి దేవదాస్, ఎడ్ల రవి, శ్యాగదేవందర్, శ్రీవర్ధన్, చం దు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు ఉన్నారు.

పార్టీలు, ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు

అంకుసాపూర్ ఉప ఎన్నికలో ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన పార్టీలకు అంకుసాపూర్, లక్ష్మీపూర్ గ్రామస్తులకు ఎంపీపీ జూపల్లి శ్రీలత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకారపు రవీందర్, ఎంపీటీసీ అభ్యర్థి సాడ లావణ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కేటీఆర్ సహకారంతో అంకుసాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానని లావణ్య పేర్కొన్నారు.

ఉద్వేగానికిలోనైన లావణ్య

తన భర్త మృతి చెందడంతో ఆ స్థానంలో తాడను బరిలో దిగి ఏకగ్రవంగా ఎన్నికైన అంకుసాపూర్ ఎంపీటీసీ అభ్యర్థి సాడ లావణ్య ఉద్వేగానికి లోనయ్యారు. ఆమెను సత్కరిస్తుండగా భర్తను గుర్తుచేసుకుంటూ కంట నీరు పెట్టారు. చెమ్మగిల్లిన కళ్లతో మంత్రి కేటీఆర్, నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాల పై అవగాహన పెంచుకోవాలి

వేములవాడ రూరల్ :విద్యార్థులు చట్టాలు, న్యాయస్థానలపై అవగాహన పెంచుకోవాలనీ సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి, అసిస్టెంట్ సివిల్ జడ్జి మర్గాని శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ మండలం అగ్రహారంలోని ఎస్ఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయస్థానం దాని విధుల గురించి విద్యార్థులకు అవగాహన ఉంటే న్యాయస్థానాలపై పనిభారం తగ్గుతుందన్నారు. సివిల్, క్రిమినల్ కోర్టుల పనితీరు, వాటి మధ్య గల తేడా, కేసుల దాఖలు చేసే విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాంబమూర్తి, లోక్ అదాలత్ సభ్యులు సీహెచ్ భాస్కర్‌తో పాటు అ ధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్

సమష్టి సహకారంతో గ్రామ అభివృద్ధి

- సర్పంచ్ నర్సింగోజు రామకృష్ణ

బోయినపల్లి:సమష్టి సహకారంతో గ్రామాభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ నర్సింగోజు రామకృష్ణ చెప్పారు. శనివారం సర్పంచ్ రామకృష్ణ అధ్యక్షతన కోరెం గ్రామ సభ జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామాభివృద్ధికి చేయాల్సిన పనులకు పలు తీర్మాణాలు చేశారు. గ్రామ పంచాయతీకి మంజూరు అయ్యే నిధులను గ్రామాభివృద్ధికి అందరి సహకారంతో వ్యయం చేసి గ్రామాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్ల నున్నట్లు చెప్పారు. సమావేశంలో వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



కోరెంలో మాట్లాడుతున్న సర్పంచ్ రామకృష్ణ

కాంగ్రెస్‌కు గుజరాత్‌లో బుద్ధిచెప్పారు



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్



లక్ష్మణ్‌కు ప్రసాదాన్ని అందజేస్తున్న అర్చకులు

- దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్
- కాంగ్రెస్‌పై ధ్వజం

వేములవాడ, నమస్తేతెలంగాణ: కాంగ్రెస్ అధికారదాహంతో పనిచేసిన కాంగ్రెస్ పార్టీకి గుజరాత్ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. శనివారం వేములవాడలో జరిగిన బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాహుల్‌గాంధీ విద్రోహులు, విచ్చిన్నకర శక్తులతో వేడుకను పంచుకొని గుజరాత్ ఎన్నికల్లో రెచ్చగొట్టేలా అధికార దాహం కోసం చేసిన ప్రయత్నాలను ప్రజలు ఓటుహక్కుతో గుణపాఠం చెప్పారన్నారు. ఓ వైపు దేశ ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి పథంలో నడిపిస్తుండగా కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికార దాహం కోసం మాత్రమే ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. గడిచిన గుజరాత్ ఎన్నికల ఫలితాలే మోడి పాలనకు నిదర్శనమని కొనియాడారు. 2018 నుంచే కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధమయ్యే సంవత్సరంగా భావించి బీజేపీని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ దళిత మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి రాము, రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగారాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు కుమ్మరి శంకర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు జంగం రాజేందర్, తదితరులు ఉన్నారు.

వేములవాడ కల్చరల్ : వేములవాడ రాజన్నను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆయనకు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రాజు

బోయినపల్లి : ఆటో యూనియన్ మండల అధ్యక్షుడిగా ఎడపల్లి రాజు ఎన్నికయ్యారు. మండల ఆటో యూనియన్ ఎన్నికల్లో ఆధ్యక్షుడిగా రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పులి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పొత్తురి రజనీకాంత్, క్యాషియర్‌గా ఎడపల్లి శ్రీరాములును కూడా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ నాయకులు రవి, ఎస్‌కే గౌస్, అంజయ్య, నాగరాజు, ఎడపల్లి మహేందర్, అనీల్ ఉన్నారు. అధ్యక్షున్ని స్థానిక యూత్ క్లబ్ నాయకులు సాగర్, దాసరి జగన్, గోపాల్, అజీమ్, అనీల్, సాయి ఘనంగా సన్మానించారు.

రాజన్న సేవలో ఆంధ్రాబ్యాంక్ ఢిల్లీ శాఖ ఏజీయం

వేములవాడ కల్చరల్ :
వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారిని శనివారం ఆంధ్రాబ్యాంక్ ఢిల్లీ శాఖ ఏజీయం యం.సీతారామరావ్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నాగిరెడ్డిమండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు. స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట వేములవాడ ఆంధ్రాబ్యాంక్ చీఫ్ మేనేజర్ ముక్కామల రవిశర్మ, అసిస్టెంట్ మేనేజర్ సాయి, సత్యనారాయణ, శ్రీధర్ తదితరులు ఉన్నారు.



ఆంధ్రాబ్యాంక్ ఏజీఎమ్‌కు ప్రసాదాన్ని అందజేస్తున్న అర్చకులు

సిరిసిల్ల

ntnews.com ntrajanna.com

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

■ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

■ అభివృద్ధి పనులకు భూమిపూజ



వల్లంపట్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట: గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. మండలంలోని వల్లంపట్ల, వెల్జిపూర్, పెద్ద లింగాపూర్ గ్రామాల్లో శనివారం ఆయన శ్మశానవాటికలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒక్కో శ్మశాన వాటికకు ₹10లక్షల నిధులు మంజూరు చేశామనీ, త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని సర్పంచులకు సూచించారు. శ్మశాన వాటికలను ప్రభుత్వ భూమిలో గానీ, దాతల సాయంతో వారి భూమిలో గానీ ఏర్పాటు చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. శ్మశానవాటికలను త్వరగా పూర్తి చేయడానికి కావాల్సిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని ఎంపీడీవో సంధ్యారాణిని ఆదేశించారు. భూసమస్యలు రాకుండా చూడాలని ఎస్ఐ లక్ష్మారెడ్డికి సూచించారు. అందరి సహకారంతో శ్మశానవాటికల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.

■ **క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి**

గ్రామీణ ప్రాంత యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. వల్లంపట్లలో మండలస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి, మాట్లాడారు. క్రీడలతో మంచి భవిష్యత్తు ఉం దనీ, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఎంపీపీ గుడిసె ఐలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు, గంథాలయ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్, ఏఎంసీ చైర్‌పర్సన్ గుండ సరోజన, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జి.తిరుపతి, వైస్ ఎంపీపీ డి.మల్లయ్య, సర్పంచులు కే.వెంకట్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, జి.ఎల్లవ్వ, ఎం.మంజుల, ఎం.సంజీవ్, వినోద్, చంద్రయ్య, ఎంపీటీసీలు భాస్కర్, కే.పద్మ, ఎ.వర వ్వ, బి.నర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్లు అనిల్, సాదుల్, రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బాలరాజు, నాయకులు జి.ముత్తయ్య, రాజశేఖర్, వెంకటేశం, ఎ.కొమురయ్య, కిషన్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, ప్రభాకర్, రమేశ్ పాల్గొన్నారు.

■ **సేవాభావం కలిగి ఉండాలి**

ప్రతిఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెద్దలింగాపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 55 బెంచీలు, వాటర్ ప్లాంట్, క్రీడా సామగ్రి, ల్యాబ్ పరికరాలు, ప్రొజెక్టర్ అందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై, మాట్లాడారు. రోటరీ క్లబ్ ద్వారా అనంతగిరి గ్రామానికి చెందిన జాల మధుసూధన్ రెడ్డి, బాపురెడ్డి వారు చదువుకున్న పెద్దలింగాపూర్ పాఠశాలకు సామగ్రి అందించడం సంతోషమన్నారు. సామగ్రిని అందించిన రోటరీ క్లబ్ సభ్యులు లింగం గౌడ్, విజయలక్ష్మి, మోహన్, కేవీఎన్ కార్తీక్, మహాబలను ఎమ్మెల్యే అభినందించారు. పాఠశాలలో నిర్మించిన మధ్యాహ్న భోజన వంట గదిని ఆయన ప్రారంభించారు.



కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే రసమయి



వెల్జిపూర్‌లో శ్మశానవాటికకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే



ట్రాన్స్‌పార్మర్‌ను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ ఆగయ్య

వసతుల కల్పనకు కృషి

■ **జడ్పీటీసీ తోట ఆగయ్య**

వీర్నపల్లి: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని జడ్పీటీసీ తోట ఆగయ్య అన్నారు. మండలంలోని రంగంపేట బుగ్గరామన్న ఆల య అవరణలో ఏర్పాటు చేసిన ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం జడ్పీటీసీ ప్రారంభించి, మాట్లాడారు. ఎనిమిది స్తంభాలతో విద్యుత్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సుపరిపాలన సాధ్యమనీ, మారుమూల గ్రామాలను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి ఫలాలు గ్రామాలకు అందుతున్నాయన్నారు. అనంతరం బుగ్గ రామన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అందె సుభాశ్, సింగిల్ విండో చైర్మన్ గుండారాపు కృష్ణారెడ్డి, సర్పంచ్ సుతారి మల్లవ్వ, ఎంపీటీసీ ఎడ్ల మణెమ్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మల్లయ్య, బుగ్గయ్య, విఠల్‌నాయక్, దేవేందర్, రఫీ, శేఖర్, లింబయ్య, కాశీరాం పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఉపాధ్యాయులు

డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట:

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కాలెండర్‌ను ఎంపీపీ గుడిసె ఐలయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో సంధ్యారాణి, వైస్ఎంపీపీ దొంతి మల్లయ్య, ఎం పీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజేశం, డీటీఎఫ్ మండల ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తూం కుంట నరేందర్‌రెడ్డి, జలేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఆశోక్‌రెడ్డి, వెంకట రమణాచారి, ఆశోక్, దేవరాజు, మధు, రమేశ్, మల్లేశం, నాయకులు సంతోశ్‌రెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్: పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూమయ్య, గౌరవాధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్, కార్యదర్శిగా ప్రభులత, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బి.వెంకన్న, ఉపాధ్యక్షులుగా మహేందర్‌రెడ్డి, ఎండీ రషీద్, రాజేశ్వరి, సంయుక్త కార్యదర్శులుగా సీతామహాలక్ష్మి, అలీం, విజయ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కృప, భూమయ్య, ప్రమీల, కోశాధికారిగా రాజేందర్‌రాజు, ప్రచార కార్యదర్శిగా మోహన్, సభ్యులుగా పురుషోత్తం, మోహన్, రాజేందర్, ఆంజనేయులు, శంకరయ్య ఎన్నికయ్యారు.

సమస్యల పరిష్కారానికి కృషి

■ గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుకుందాం

■ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య



సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ శంకరయ్య

గంభీరావుపేట: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, గ్రామాలను బాధ్యతగా అభివృద్ధి చేసుకుందామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య అన్నారు. ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వ అధ్యక్షతన శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించగా, గ్రంథాలయ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత మూడేళ్లలో మంజూరైన అభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితో పూర్తి చేసుకుందామని జడ్పీటీసీ మల్లుగారి పద్మ పేర్కొన్నారు. మిషన్ భగీరథలో భాగంగా మండల కేంద్రంలో పైపులైను పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీటీసీ కమలాకర్‌రెడ్డి అధికారులను కోరా రు. షాదీఖాన నిర్మాణంలో జాప్యం జరుగుతున్నదనీ, నిధులు మంజూరైన పనులు జరగడం లేదని మండల కోఆప్షన్ సభ్యుడు సభాదృష్టికి తీసుకొచ్చారు. నాగంపేట గ్రామస్తులకు తాగు నీరందించే బావి పక్కన చెరువు శిఖం భూమిలో అక్రమంగా తవ్విన వ్యవసాయపు బావిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఎల్లం అధికారులను కోరారు. గ్రామాల వారీగా మంజూరైన డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ప్రగతి భవనాల నిర్మాణానికి స్థలాల గుర్తించాలని ఎంపీపీ ప్రజాప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ, బంగారు తెలంగాణలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, బాధ్యతగా గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు పక్కా భవనాలు నిర్మించి, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీటీసీ మల్లుగారి పద్మ, సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్, ఎంపీడీవో సురేందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ యూసుఫ్, వైస్ ఎంపీపీ జి.వెంకటమ్మ, కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌అలీ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెవుల మల్లేషం, ఈవోపీఆర్డీ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

'పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి'

కలెక్టరేట్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా సీపీఎస్ ఉపాధ్యాయ సంఘం సమీక్షా సమావేశాన్ని అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొండం శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏలేశ్వరం వంశీకృష్ణ, సంజీవ్, బిట్ల శ్రీనివాస్, గుర్రం సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామంచ రవీందర్, జిల్లా మహిళా కన్వీనర్‌గా జంగం నిర్మల, కార్యదర్శిగా బొంపెల్లి హరికిశోర్, కోశాధికారిగా ఆకునూరి రాజయ్య, సంయుక్త కార్యదర్శిగా షరీఫ్, ప్రచార కార్యదర్శిగా భిక్షపతి, మహిళా కార్యదర్శులుగా లావణ్య, స్వప్న, జిల్లా కార్యవర్గ సభ్యులుగా జి.రాజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమలాకర్ తెలిపారు.

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

What are the merits of road transport?

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Donations To Legacies To Entrance Fee To Life membership fee To Sports income To Sundries To Sale of old newspapers	15000 50000 10000 5000 3000 17000 5000 500	By Land By Building By Furniture By Sports material By Sports expenditure By General expenses and maintenance By Balance c/d	10000 40000 10000 5000 6000 4000 28000
	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses To Sports expenditure To Ground expenses and maintenance To Sports material depreciation 5000X10/100 To Surplus	1000 6000 4000 500 63500	By Subscriptions (15000+5000) By Donations 50% To Legacies 50% To Life membership fee50% To Entrance fee 50% By Sports income By Sundries By Sale of old newspapers	20000 25000 5000 1500 2500 17000 5000 500
	76500		76500



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL
Sr. COMMERCE

5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **What are the merits and demerits of road transport?** This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Entertainment receipts To Sale of old furniture (Book value : 200) To Donations	4000 2080 120 3000	By Salaries By Entertainment expenses By General expenses By Investments By Printing By Furniture By Balance c/d	3000 1600 600 2000 1400 600 600
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500) To Entertainment expenses To General expenses To printing To DEP on furniture (600X10/100) To loss of old furniture sold(200-120)	3500 1600 600 1400 60 80	By Subscriptions (4000+1000) By Entertainment receipts By Deficit	5000 2080 160
	7240		7240

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రాంపాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానల్లో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్టలక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధుకోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రియ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు?
1) జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యు యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

WANTED HEALTH CARE REAL ESTATE TO-LET BUSINESS OFFER EDUCATION CLASSIFIED

WANTED

★మా పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం గల Marketing Boys (Degree &Two Wheelar) రిసెప్షనిస్ట్ (Female,Degree & కంప్యూటర్ నాలెడ్జ్) అనుభవం గల ల్యాబ్ టెక్నీషియన్ (MLT) స్వయంగా సంప్రదించండి: సుభాష్‌నగర్ , కరీంనగర్. NTK-191487

★ఆరోగ్యం మరియు ఆదాయం కావాలనుకొనే వారికి నేచురల్ & కెమికల్ ఫ్రీ అలొవెర (కలబంద) ప్రొడక్ట్స్ కంపెనీలో డిస్ట్రిబ్యూటర్‌గా గొప్ప అవకాశం. (నో ఇన్‌వెస్ట్‌మెంట్) Ph: 9010680555. NT-197081

★సొంత కంప్యూటర్ గల వారికి గొప్ప అవకాశం. ఇంటి దగ్గరే వుంటూ Vehicle Insu., form filling (Part/Full time) Work చేస్తూ నె|| 9000 నుండి 19000/- వరకు సంపాదన. Cont: Prime Tech. 9502174920. NT-195244

★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675. NT-195426

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128. NLG-10622

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822. NT-189831




WANTED

★To work in pan India e-Govt and private projects. Please join hands with us to fill your dreams in right, way. For future details Contact Naresh. Ph: 830-912-9133. NT-195601

సత్యలక్ష్మి రైస్‌డిపో

★ మావద్ద: HMT, BPT, జైశ్రీరాం, బాస్మతి బియ్యం లభించును. మావద్ద:అన్ని రకాల శుభకార్యములకు సూపర్ ఫైన్ రైస్ లభించును. డోర్ డెలివరీ సౌకర్యం కలదు. మావద్ద:కొత్త బియ్యం సరసమైన రేట్లకే అమ్మబడును. సంప్ర|| చొప్పదండి రోడ్, కరీంనగర్. జి.అశోక్ సెల్: 9133606622,7989258773 NTK- 191265

PLOT FOR SALE



★KNR కొత్తపల్లి నుండి రామడుగు పోవు దారిలో మోతె గ్రామంలో కమర్షియల్ ప్లాటింగ్ చేసి ఉన్న భూమి ప్లాట్‌ల వారిగా గాని/గుంటల వారిగా గాని/ ఏక మొత్తంగా అమ్మబడును. సెల్: 7732013929. NTK-180297

★ "ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ|| 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907. NT-195427

FARM LAND FOR PLOTS

★భువనగిరి 10km దూరంలో, ఫామ్ ల్యాండ్‌లో మామిడి చెట్లు, గంధం చెట్లతో గ|| 1800 మాత్రమే, 24 నె|| EMI సౌకర్యం కలదు. Ph: 9542988848. NT-197205

టెలికాలర్స్ కావలెను

★Idea Office లో జాబ్ చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Near భద్రకాళి హాస్పిటల్ BeSide హుస్సేన్ చికెన్ సెంటర్, కరీంనగర్. సంప్ర|| సెల్:8074156114 NTK-196158

JOB'S APPLY NOW

★JSR Group Sun City యాదగిరిగుట్ట WGL హైవేలోని వెంచర్‌లలో ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ M/F కావలెను. Age 25 above జీతం+ కమీషన్+ఇన్‌సెంటివ్స్. సం|| 7794003727. NTK-180399

ASTROLOTY



★ఓంశక్తి జ్యోతిష్యాలయం: వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, ప్రేమపెళ్లి సమస్యలు, సంతానం లేనివారికి, మనశ్శాంతి లక్ష్మిశాంతి, ఏ చెడు ప్రయోగాలకైన పరిష్కారం చూపబడును. Ph: 9848455863 NT-195332

SERVICES




★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822 NT-189822

WEDDING SERVICES

★SV EVENTS: ఎంగేజ్‌మెంట్, సంగీత్ మహెంది, మ్యారేజ్, రెసెప్షన్ మొ|| అన్ని ఫంక్షన్స్ Package పద్ధతిలో చేయబడును. మావద్ద: మంగళ స్నానం ,పల్లకి, గుర్రపు బగ్గి, జూమర్ లైటింగ్,జాలనా బ్యాండ్, అర్కెస్ట్రా, Spl Couple Entry Themes, candid Photography, LED Walls, DanceFloor, Catering Services. సెల్ : 8106768655, KNR. NTK-196161

REAL ESTATE



★A1 రియల్ ఎస్టేట్: 20 సంవత్సరములు అనుభవం కలిగిన సంస్థ ప్లాట్లు,ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, Flats, వ్యవసాయ భూములు అమ్మేవారు/కొనేవారు సంప్రదించగలరు: సెల్: 9849112007 NTK-191327

★హనుమాన్ నగర్‌లో వినాయక టవర్ దగ్గర ఉత్తరం ఫేస్ గల 30X49 160 చ||గ||ల ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు: సెల్: 9866846050. NTK-191328

HOUSE FOR RENT

★శాతవాహన యూనివర్సిటీ 1st Gate ఎదురుగా ఉన్న ఇండిపెండెంట్ హౌజ్ కిరాయికి ఇవ్వబడును. విద్యానగర్, కరీంనగర్. సంప్ర|| సెల్ : 9701717676 NTK-196160

ఇల్లు అమ్మబడును


★కరీంనగర్ కోతిరాంపూర్ ఇండియన్ గ్యాస్ గోదాం దగ్గర 2అంతస్థుల బిల్డింగ్ (G+1) అమ్మబడును. సంప్ర|| సెల్:7337437679 NTK-191264

ASTROLOGY



★కాల సర్ప, కుజ ఇతర గ్రహ దోషాలు మీజాతకంలో ఉన్నట్లయితే తెలియజేస్తూ ఉచితంగా గ్రహ కుండలి పంపగలను. మీపేరు పుట్టిన తేది సమయం తెలుపగలరు. సంప్ర|| సెల్ : 9247131753, 9110726586 watsapp NTK-191326

LOANS



★సులభమైన డాక్యుమెంటేషన్‌తో గృహ రుణాలు, మార్ట్‌గేజ్ లోన్లు తక్కువ సమయంలో ఇప్పించబడును. FIVE STAR HOUSING LOANS, Karimnagar. Y. LINGAREDDY. Cell: 9542574981. NTK-196162

TO-LET



★మాచర్ల గార్డెన్ దగ్గర శ్రీనగర్ కాలనీ లోని H.No.9-4-94/2, ఇంటి యందు 1st Floorలో 2BHK family పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. సం.ప్ర|| సెల్: 9848526865 NTK-4259

EDUCATION TRAINING

★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986. NT-197203

DISTRIBUTORS WANTED

★Distributors wanted for Patanjali Products, Respond with Valid Drug License to chak.gadde@otify.in or Call: 040-33462433 NT-51336

DISTANCE EDUCATION

★Direct 10th, Inter, Degree (All), P.G (All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech ITI, LLB, Ph.D for Discontinue March Exams. Ph: 9160081597/ 7093266087. NT-51583

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



రేపు న్యాయవాదుల సంఘం భవనం ప్రారంభం

■ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

సిరిసిల్ల లీగల్:సిరిసిల్లలో నూతనంగా నిర్మించిన న్యాయవాదుల సంఘం భవనాన్ని సోమవారం మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సిరిసిల్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిరిసిల్ల న్యాయవాదుల సంఘంలో ఇప్పటి వరకు 105 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. న్యాయవాదుల సంఘం పాత భవనం శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.33లక్షలతో న్యాయవాదుల సంఘం నూతన భవనాన్ని నిర్మించామనీ, మంత్రి చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభిస్తారని చెప్పారు.

విద్యార్థులకు చేయూత

అభినందనీయం

■జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్

■జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

ముస్తాబాద్: నిరుపేద విద్యార్థులకు తమవంతు బాధ్యతగా పూర్వ విద్యార్థులు చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థి, హైకోర్టు న్యాయవాది రాజమల్లారెడ్డి, కిరణ్‌రెడ్డి 160 మంది విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డీఈవో రాధాకిషన్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు నోట్‌బుక్కులు అందజేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ విద్య బలోపేతానికి అనేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. తమవంతు సహకారంగా పూర్వ విద్యార్థులు చేయూతనందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతంలోని పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలకు ఎదిగిన పూర్వ విద్యార్థులు పాఠశాలల పరిరక్షణతోపాటు విద్యాభివృద్ధికి సహకరించడం హర్షనీయమన్నారు. రాజమల్లారెడ్డి ఎనిమిది సంవత్సరాలుగా తాను చదివిన పాఠశాల విద్యార్థులకు నోట్‌పుస్తకాలతో పాటు విద్యాసామగ్రిని అందించడం అభినందనీయమని కొనియాడారు. దాతలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని, విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో ముందుండాలనీ, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నర్సయ్య, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్‌పాషా, దీటి నర్సింహులు, హెచ్‌ఎం విఠల్‌నాయక్, గరిపెల్లి అశోక్, హన్మంతరెడ్డి, తిరుపతి, రాందాస్, చారి పాల్గొన్నారు.

నేటితరానికి పూలే ఆదర్శం..

■ఆర్డీవో పాండురంగ



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఆర్డీవో పాండురంగ

సిరిసిల్ల టౌన్: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జీవితం నేటితరానికి ఆదర్శమని ఆర్డీవో పాండురంగ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీఎస్ యూటీఎఫ్, బీటీఏ, ఎంఎస్ టీఎఫ్, బోధి సొసైటీల ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించగా, ఆర్డీవో ముఖ్య అతిథిగా విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే స్త్రీ విద్యాభివృద్ధికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. సామాజిక చైతన్యంతోపాటు సమాజంలోని రుగ్మతలను తొలగించేందుకు ఆమె చేసిన కృషి చారిత్రకమన్నారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో బీటీఏ జిల్లా అధ్యక్షుడు మార్వాడి గంగరాజు, అంబటి రమేశ్, జక్కని నవీన్, కులేరి ప్రేంసాగర్, వాసరవేని పర్శురాం పాల్గొన్నారు

నాణ్యమైన విద్యనందించాలి

■ మానిటరింగ్ కమిటీ
రాష్ట్ర పరిశీలకులు కళ్యాణి

ముస్తాబాద్: విద్యార్థులకు ఆటపాటల ద్వారా విద్య నేర్పుతూ టీఎల్ఎం తయారుచేసి, నాణ్యమైన విద్యనందించాలని మానిటరింగ్ కమిటీ రాష్ట్ర పరిశీలకులు కళ్యాణి అన్నారు. మండలంలోని ఆవునూరు ప్రాథమిక పాఠశాలను శనివారం వారు సందర్శించారు. పాఠశాలలోని రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు చేపట్టిన 'త్రీఆర్స్' అమలుతీరు, సీసీఈ విధానం, ప్రారంభ పరీక్ష, అంత్య పరీక్ష ఫలితాలను పరిశీలించారు. కార్యక్రమంలో మానిటరింగ్ సభ్యులు సురేందర్‌రెడ్డి, హెచ్‌ఎం గోక యాదగిరి, ఉపాధ్యాయులు దేవేందర్, నవ్య, సుజాత, శిరీష, రమణ, తాహెర, తదితరులు పాల్గొన్నారు.


ముస్తాబాద్: ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మానిటర్ బృందం

■ అభ్యాసన సామర్థ్యాన్ని పెంచాలి

గంభీరావుపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అభ్యాసన సామర్థ్యాన్ని పెంచాలని రాష్ట్ర మానిటరింగ్ అధికారి పీఎం షేక్ సూచించారు. సముద్రలింగాపూర్ పాఠశాలను శనివారం అభ్యసనాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో 'త్రీఆర్స్' అమలు తీరుపై తనిఖీ చేశారు. విద్యార్థులు సాధించిన పురోగతిని వారు సమీక్షించారు. ఉపాధ్యాయులు అనుసరించిన పద్ధతులు, నిర్వహించిన కార్యక్రమాలు, పరీక్ష పేపర్లు, రిజిస్టర్లు తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా మానిటరింగ్ అధికారి పాతూరి మహేందర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎంలు బాలెల్లయ్య, వర్జున్ నాయక్ ఉన్నారు.

■ పాఠశాలల సందర్శన

వీర్నపల్లి: మండల కేంద్రంలోని, గర్జనపల్లి ఉన్నత పాఠశాలలను రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యుడు నలమాచు హరిప్రసాద్ సందర్శించారు. 'త్రీఆర్స్' ప్రగతి, సీసీఈ నిర్వహణపై రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. స్కూల్ బ్యాగుల బరువులను పరీక్షించారు. గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం జలేందర్, హెచ్‌ఎం లక్ష్మణ్‌రావు ఉన్నారు.

■ ఉపాధ్యాయ సంఘం నేతల వినతి

ఇల్లంతకుంట: సీసీఈ విధానం, 'త్రీఆర్స్' లోపాలను సవరించాలంటూ రాష్ట్ర మానిటరింగ్ కమిటీ సభ్యుడు దివాకర్‌కు మండల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి దయానంద్ మాట్లాడుతూ, లోపభూయిష్టమైన సీసీఈ విధానం, 'త్రీఆర్స్'లను సవరించాలన్నారు. మానసిక స్థాయికి తగ్గట్టు, విద్యా విధానం ఉంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. ఎంఈవో బన్నాజి, కస్తూర్బా గాంధీ ఓఎస్ శిరీష, ఆర్.రవీందర్, వేంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.


ఇల్లంతకుంట: వినతి పత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు


వీర్నపల్లి: రికార్డులను పరిశీలిస్తున్న మానిటరింగ్ సభ్యులు

ఊడిన బస్సు చక్రం

■ త్రుటిలో తప్పిన ప్రమాదం ■ రగుడు శివారులో ఘటన


ఊడిపడ్డ బస్సు చక్రం

సిరిసిల్లక్రైం: సిరిసిల్ల నుంచి కరీంనగర్‌కు వెళుతున్న నాన్ స్టాప్ బస్సు చక్రం ఊడింది. శనివారం రాత్రి సిరిసిల్ల పాత బస్టాండ్ నుంచి కరీంనగర్‌కు బస్సు వెళుతండ గా, సిరిసిల్ల మండలం రగుడు శివారులో బస్సు వెనుక చక్రం ఊడిపోయింది. బస్సులో సుమారు 50మంది వరకు ప్రయాణిస్తుండగా, త్రుటిలో ప్రమాదం తప్పింది. ప్రయాణికులు ఇతర బస్సులో గమ్యస్థానాలకు చేరుకున్నారు. కాగా, సంఘటన స్థలానికి ఆర్టీసీ అధికారులు, పోలీసులు వెళ్లి విచారణ చేశారు. ప్రయాణికులు భయాందోళన గురికాగా, జిల్లా కేంద్రంలో కలకలం రేపింది. ప్రమాదమేమి జరుగపోవడంతో ప్రయాణికులు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

ఇసుక రీచ్‌ల పరిశీలన

సిరిసిల్లక్రైం: జిల్లాలో ఇసుక రీచ్‌లను శనివారం టీఎస్ ఎండీసీ జనరల్ మేనేజర్ రాజేందర్‌రెడ్డి పరిశీలించారు. జిల్లాలోని కొడుముంజ, చింతలఠాణలలోని ఇరిగేషన్, 2బీహెచ్‌కే రీచ్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లెల్లలోని వేబ్రిడ్జితోపాటు ఇసుక పాలసీ అమలును పర్యవేక్షించారు. త్వరలో ఇసుక పాలసీని మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నామనీ, ఇందుకు అన్నివిభాగాలకు అన్‌లైన్‌లో ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట తారకనాథ్‌రెడ్డి, మైనింగ్ ఏడీ సైదులు, తదితరులు పాల్గొన్నారు.


ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న ఎం. రాజేందర్‌రెడ్డి

'సీపీఎస్‌ను రద్దు చేయాలి'


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ సంఘం ఉపాధ్యాయులు

గంభీరావుపేట: సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ గజ్వేల్‌లో చేపట్టిన ఆయుత ధర్మ దీక్ష చేపట్టినట్లు ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సమావేశానికి వారు హాజరై, మాట్లాడారు. సీపీఎస్ రద్దయ్యే వరకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండలాధ్యక్షుడు గంద్యాడపు శ్రీనివాస్, కార్యదర్శి మహేశ్, ఆర్థిక కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, భరత్, దేవయ్య పాల్గొన్నారు.

ముస్తాబాద్: సీపీఎస్ రద్దు చేయాలని సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల కేంద్రంలో చేపట్టిన దీక్షను జయప్రదం చేయాలని టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బాబు పిలుపునిచ్చారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో దీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. ఎంపీడీవో ఓబులేష్, నర్సింహులు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

నియామకం

ఇల్లంతకుంట: మండలంలోని జంగంరెడ్డిపల్లి రామలింగేశ్వర ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా తూంకుంట రఘుపతిరెడ్డిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలకవర్గం కమిటీ సభ్యులుగా పారిపెల్లి మోహన్‌రెడ్డి, కుమ్మరవేణి మహేందర్, తిప్పరవేణి నరేశ్, బుర్ర కిష్టయ్య, వొల్లాల తిరుపతి, నాంపల్లి తిరుపతి, విలాసాగరం శ్రీహరి, మల్లవారి రాజయ్య, మల్లవారి మల్లేశం తదితరులు ఎన్నికయ్యారు.

జల విహార కల సాకారం

■ కోటిలింగాలలో బోటింగ్ ప్రారంభం ■ చారిత్రక ప్రాంతానికి కొత్త శోభ
■ తెలంగాణ పంట పొలాలకు నీళ్లిచ్చే గడ్డ కరీంనగర్
■ ప్రతి వాగూవంకకు పునరుజ్జీవం ■ పర్యాటక ప్రాంతంగా ఉమ్మడి జిల్లా
■ దశలవారీగా కోటిలింగాల అభివృద్ధి ■ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్


బోటింగ్ చేస్తున్న మంత్రి ఈటల రాజేందర్, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, తదితరులు

ధర్మపురి, నమస్తే తెలంగాణ: వెల్గటూర్ మండలంలోని కోటిలింగల వద్ద గోదావరిలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు బోట్లను ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఈటల మాట్లాడుతూ నీటికే నడత నేర్పిన ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమనీ, 'దున్నని భూమి.. వాడని నీరు.. అడవిలో కాసిన వెన్నెలతో సమానం'' అని గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అనీ, నీటి శక్తిని, విలువను గుర్తించిన గొప్ప శోధకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటయ్యాకనే గోదావరి, కృష్ణ నదుల ప్రాముఖ్యం ప్రజలకు తెలిసిందన్నారు. గోదావరి నది తెలంగాణలో భాసర, ధర్మపురి, కోటిలింగాల క్షేత్రాలమీదుగా ప్రవహిస్తున్నదనీ, ఎల్లంపలి, తుపాకులగూడెం, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం వద్ద గోదావరిపై ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి, పోచంపాడు నుంచి తుపాకుల గూడెం దాకా వందల కిలోమీటర్ల మేర నీటిని ఆపే కార్యక్రమానికి స్వీకారం చుట్టామన్నారు. జూన్ కల్లా ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ పొలాలకు నీళ్లిచ్చే అడ్డా కరీంనగర్ జిల్లా అన్నారు. ఎస్సారెస్పీ 1963లో నిర్మిస్తే కోటిలింగాల, ధర్మపురిలోని పంటపొలాలకు ఏనాడూ నీరు రాలేదన్నారు. ఎడారిగా మారిన పంటపొలాలకు ఎల్లంపెల్లి ప్రాజెక్టుతో నీరుచేర్చి జీవం పోశామన్నారు. దేవాలయాలకు, భక్తికి నిలయం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అనీ, ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తామని చెప్పారు. కోటిలింగాల ప్రాంతంలో గెస్ట్ హౌస్, రెస్టారెంట్‌తో పాటు మరిన్ని బోట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

■ కల నెరవేరింది : చీఫ్‌విప్ ఈశ్వర్

కోటిలింగాలలో బోటింగ్ ఎన్నో రోజుల కల అనీ, ఇన్నాళ్లకు నెరవేరిందని ప్రభుత్వ చీఫ్‌విప్ ఈశ్వర్ ఆనందం వ్యక్తంచేశారు. శాతావాహనుల తొలి రాజధాని కోటిలింగాల అనీ, శాతవాహనులు 400ఏళ్లు ఏకధాటిగా పాలించినట్లు చరిత్ర చెబుతున్నదనీ, ఈ ప్రాంతంలో ఏమూలన తవ్వినా పురాతన నాణేలు, అనవాళ్లు లభిస్తాయన్నారు. అంతటి గొప్ప క్షేత్ర ఘన కీర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకే పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో దేవాలయాలకు నేరుగా నిధులిచ్చి అభివృద్ధి చేసిన దాఖలాల్లేవన్నారు. భద్రత కోసం ఔట్ పోస్ట్ ఏర్పాటు చేశామనీ, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామనీ, సాంకేతిక సిబ్బందిని నియమిస్తామని తెలిపారు.

■ శాతివాహనుల కళ కనిపిస్తున్నది: కలెక్టర్ శరత్

శాతివాహనుల కాలంలో కళకళలాడినదానికంటే గొప్పగా ఈరోజు కోటిలింగాల కళకళలాడుతున్నదని కలెక్టర్ శరత్ ఆనందం వెలిబుచ్చారు. గోదావరి పర్యాటక ప్రదేశం ఇక్కడి నుంచే మొదలవుతుందని తెలిపారు. కోటిలింగాల, ధర్మపురి, రోళ్లవాగు, పొలాస, జగిత్యాల ఖిల్లా, కొండగట్టు, వేములవాడ వెళ్లేలా సర్క్యూట్ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అనంతరం కోటిలింగాల కోటేశ్వరాలయంలో మంత్రి ఈటల, చీఫ్‌విప్ ఈశ్వర్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పూజలు చేశారు. అంతకు ముందు వారికి ఆలయ సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు.

సండే స్పెషల్

లోగిళ్లలో హరివిల్లు!

అతివల మునివేళ్లలోంచి జాలువారే ముత్యాల ముగ్గులు











- సప్తవర్ణాలతో శోభిల్లే వాకిళ్లు
- తెలుగింట ముచ్చటగొలిపే రంగవల్లులు
- ముగ్గు శాస్త్రం కొత్త పుంతలు
- ఆధునికత రంగరించుకొని నయా డిజైన్లు
- సంక్రాంతి సంబురాల్లో ప్రత్యేకం
- ప్రత్యేక పోటీలు.. అతివల ఉత్సాహం

ముగ్గు.. ఆడపడుచుల మునివేళ్లలోంచి జాలువారుతుంది! వాకిళ్లలో వర్ణరంజితమవుతుంది! తెలుగింట రంగుల పూదోటను తలపిస్తుంది! ముఖ్యంగా సంక్రాంతి పండుగకు సరికొత్త శోభను తెస్తుంది! అందుకే ఈ ముగ్గు నేటికీ ముచ్చట గొలుపుతున్నది! నేడు ఆధునికతతో జత కలిసి కొత్త పుంతలు తొక్కుతున్నది! ఒక్క వాకిళ్లకే పరిమితం కాకుండా మరెన్నో వస్తువులకు డిజైన్లుగా మారి ఆకర్షిస్తున్నది!

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

తెలుగిళ్లలో ముగ్గుకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నది. కోడికూతలతో నిద్రలేచి, వాకిలూడ్చి, కల్లాపి చల్లి వాకిట్లో రంగవల్లులు వేయడం అనాదిగా వస్తున్నది. ముగ్గుకు పల్లే పట్నం అనే తేడా లేదు. పేదా ధనికా బేధం అంతకన్నా లేదు. మగువల మునివేళ్ల నుంచి జాలువారి అవనిపై హరివిల్లు ఆవిష్కృతమవుతుంది. ఆ ఇంటికి కొత్త అందం తెస్తుంది. సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇల్లూ ఓ ముగ్గుల పూదోటను తలపిస్తుంది. నిజం చెప్పాలంటే.. నాటికి నేటికి ముగ్గు ప్రాధాన్యత మరింత పెరిగింది. ఒకప్పుడు సుద్దతో మాత్రమే వేసుకునే ముగ్గు ఇపుడు రకరకాల రంగులతో శోభిల్లుతున్నది.

దేశమంతటా సంప్రదాయం..

మన ప్రాచీన కళ అయిన ముగ్గు హిందూ ఆచార వ్యవహారాల్లో మమేకమై పోయింది. దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాల్లో దర్శనమిస్తుంది. ఒక్కో చోట ఒక్కో రకంగా కనిపిస్తుంది. కొన్ని ప్రాంతాల్లో ఇంటి గోడలను ఎర్రమట్టితో అలికి వాటి మీద చక్కటి పువ్వులు, ఆకుల ఆకారంలో ముగ్గులు పెడతారు. కొన్ని ఆటవిక తెగల వారైతే రకరకాల ఆకులను ఎండగట్టి తయారు చేసిన పొడులను రాయి ముగ్గులో కలిపి పరిసరాల్లో ముగ్గులు పెట్టుకుంటారు. ఈ విధంగా చేయడం వల్ల విష కీటకాలు, పాములు, తేళ్ల వంటివి ఆ పరిసరాల్లోకి రావని వారు నమ్ముతారు. ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గును చావోక అని పిలుస్తారు. ముగ్గులతో అలంకరించిన ఇంటిని అదృష్టం వరిస్తుందనీ, ముగ్గులు వేసినవారికి శుభాలు కలుగుతాయని వీరు విశ్వసిస్తారు. వీరు బియ్యపు పిండితో లేదా తెలుపు రంగు దుమ్ముపొడితో తమ ఇళ్లల్లో ముగ్గులు వేస్తారు. ఇక మహారాష్ట్రలో ఇండ్ల ద్వారాల మీద ముగ్గులతో అలంకరిస్తారు. కేరళలో ఓనం పండుగ సమయంలో పది రోజుల పాటు ఇండ్లలో తప్పని సరిగా రంగవల్లులు వేస్తారు. బియ్యం పిండి, సుద్ద ముక్కలతో ఇంటి అరుగుల మీద కూడా వేసుకుంటారు. ముగ్గులు వేసేటప్పుడు అందులో శంఖపు ఆకారం, చక్రం ఆకారం ఉండేలా చూస్తారు. రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా ముగ్గును ఒక కళగా భావిస్తారు. మన తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కేరళ, కర్నాటక వంటి దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రాధాన్యత ఇస్తారు.

శుభాలకు సూచిక..

ఇపుడంటే అన్నీ గ్యాస్ పొయ్యిలే వాడుకలోకి వచ్చాయిగానీ, మట్టి పొయ్యిల కాలంలో వాటిని అలికి ముగ్గు పెట్టనిదే వంట చేసేవారు కాదు. మట్టిపొయ్యిలపై వంట చేసుకునే వారు ఇప్పటికీ ఇంతే. వాకిళ్లు ఊడ్చి, అలుకు చల్లిందంటే అక్కడ ముగ్గు వేయాల్సిందే. ఇపుడు వాకిళ్లన్నీ గ్రానైట్ రాళ్లతో నిండినా నీళ్లు చల్లి ముగ్గులు వేసే ఆనవాయితీ మాత్రం మహిళలు మరువలేదు. అది పల్లె అయినా, పట్టణమైనా ప్రతి హిందూ ఇంటి లోగిళ్లలో పొద్దు పొడుపునకు ముందే ముగ్గులు వేస్తారు. ఇంటి ఎదుట ముగ్గు వేయడం అంటే తమ ఇంటికి దేవతలను ఆహ్వానించడమని విశ్వసిస్తారు. ముగ్గుల వెనక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మికమైన అనేక రహస్యాలు, అర్థాలు, పరమార్థాలు, నమ్మకాలు, మూఢనమ్మకాలు కనిపిస్తాయి. దృష్టి దోషం తొలగడానికి, భూత ప్రేతాత్మలు ఇంటివైపు రాకుండా ఉండడానికి కూడా రకరకాల ముగ్గులను ఇంటి ఆవరణలో చెరిగి పోకుండా వేసుకునే వారు ఉన్నారు. ఇంట్లో ఏదైనా అశుభం జరిగినపుడు తప్పితే ప్రతి రోజూ ఇంటి ముందు ముగ్గులు వేసేవారు. ఇంకా సందర్భాలను బట్టి లతలు, పువ్వులు, తీగలు, ఓం, స్వస్తిక్, పీట, రథం, ఇలా రకరకాల ముగ్గులు వేసుకోవడం మన భారతీయులు తమ సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. దేవాలయాల్లో కొలువైన దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు కూడా రకరకాల ముగ్గులు వేస్తుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని వర్గాలకు సంబంధించిన వారంతా దేవుని పట్నాలు వేసుకోవడం ఆచారంగా వస్తున్నది. ఈ సందర్భంలో పసుపు, కుంకుమ కలిపిన బియ్యంతో వేసే ముగ్గులు చూడముచ్చటగా ఉంటాయి. శ్రీ మహాలక్ష్మికి ప్రతి రూపంగా భావించే శ్రీచక్రం కూడా ముగ్గే! పెండ్లిలో బియ్యంతోపోసే పోలు కూడా ఒక ముగ్గే! కొత్త ఇల్లు కట్టుకోవాలన్నా వాస్తు శాస్త్రం ప్రకారం ముగ్గు పోసుకునే ప్రారంభిస్తారు. గృహప్రవేశంలో ఖగోళ శాస్త్రానికి అనుగుణంగా కడపలకు పసుపు, కుంకుమతో బొట్లు పెట్టుకుంటారు. ఇలా చెప్పుకుంటూ పోతే ముగ్గు అనేది హిందూ సంస్కృతిలో భాగమై ఇప్పటికీ సజీవంగా నిలుస్తున్నది.

ఇదీ చరిత్ర..

హిందూ సంప్రదాయంలో ముగ్గులకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పూజలు, శుభకార్యాలు జరిగినప్పుడు రంగవల్లులు వేయడం మన పూర్వీకుల నుంచి వస్తున్నది. ఆర్యభట్ట ఖగోళ శాస్త్రాన్ని అధ్యయనం చేసి వాటిని ముగ్గుల రూపంలో నేల మీద చిత్రీకరించినట్లు ఆధారాల ద్వారా తెలుస్తున్నది. తర్వాత వచ్చిన మరి కొందరు ఖగోళ శాస్త్రజ్ఞులు కూడా ఇదే పద్ధతిలో ఆనాటి ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారట! హరప్పా, మొహంజోదారో, సింధు నాగరికత కాలంలో ముగ్గులు ఉన్నట్లు, ఈ కాలంలో జీవించిన వాళ్లు గుహల్లో ఉన్న రంగురాళ్లను సున్నం పిండి రూపంలో కొట్టి, పనిముట్లు, పాత్రలు, ఆయుధాలు తయారు చేసుకున్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఇదే సందర్భంలో మిగిలిన రాళ్లపిండితో తాము నివసించే గుహల్లో గోడలపై చిత్రాలను, జంతువుల బొమ్మలను గీశారనీ, నలుపు, తెలుపు, ఎరుపు, పసుపు రంగులతో చిత్రించిన చిత్రాలు చారిత్రక ఆధారాలుగా లభించాయని పేర్కొంటున్నారు. యజ్ఞయాగాదుల్లో ముగ్గులకు ప్రత్యేక స్థానం కనిపిస్తుంది. పూర్వం పురోహితులు రంగవల్లి వ్రతం నిర్వహించే వారట! ముగ్గులో తాంత్రిక శక్తి దాగి ఉందని కొందరంటే, ముగ్గుల అల్లికలో రహస్య భాష కూడా ఉందని మరి కొందరు భావిస్తుంటారు. గృహ, ఆలయ వాస్తు, ఖగోళ రహస్యాలు కూడా అందులో దాగి ఉన్నట్లు ముగ్గును లోతుగా అధ్యయనం చేసిన ఇంకొందరు వాదిస్తుంటారు.







సంక్రాంతి స్పెషల్..

ముగ్గు దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల ఆచార వ్యవహారాలను బట్టి కొనసాగుతున్నా, తెలుగురాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వచ్చిందంటే దాని ప్రత్యేకతే వేరు. కార్తీక మాసం నుంచి సంక్రాంతి వరకు అతివలు తమ లోగిళ్లను రకరకాల ముగ్గులతో నింపేస్తుంటారు. సంక్రాంతి నెల ప్రారంభమైన తర్వాత సాధారణ రోజుల కంటే ముగ్గులు వేయడంలో ప్రత్యేకత చూపుతారు. పల్లె, పట్నం అనే తేడా లేకుండా మహిళలు, యువతులు ముగ్గులు వేసేందుకు ఆరాటపడుతుంటారు. సంక్రాంతి జరిగే మూడు రోజులైతే తెలుగు లోగిళ్లలో హరివిల్లుల్లాంటి ఆకర్షణీయమైన ముగ్గులను ఆవిష్కరిస్తారు. కోడికూయకముందే లేచి, వాకిళ్లు ఊడ్చి, కల్లాపి చల్లి, వాకిళ్లను సప్తవర్ణాలతో ముంచేస్తారు. పిల్లలు, పెద్దలనే తేడా లేకుండా ఇష్టంతో ముగ్గులు వేస్తారు. పూర్తయ్యాక వాటిని చూసి, ఇతరులకు చూపి మురిసి పోతారు. సంక్రాంతి ముగ్గుల్లో ఆవు పేడతో తయారు చేసే గొబ్బెమ్మలను పసుపు, కుంకుమతో అలంకరించి నవ ధాన్యాలను ముగ్గు మధ్యన ఉంచుతారు. ఇది ఒక్క మన తెలుగు సంప్రదాయంలో మాత్రమే కనిపిస్తుంది. సంక్రాంతి పర్వదినాల్లో మాత్రమే ఈ సందడి నెలకొంటుంది.

కొత్త కళ..

ఒకప్పుడైతే ప్రతి పల్లెలో ఎన్నో పూల చెట్లు కనిపించేవి. ముఖ్యంగా ఇంటి ఆవరణలో గోరింట, గన్నేరు, పోకబంతి, చామంతి, బంతి, రుద్రాక్ష, మల్లే, మందారం, నంది వర్ధనం లాంటి రకరకాల మొక్కలుండేవి. వీటి మధ్య ఉండే వాకిలి ప్రతి రోజూ ఊడ్చి, అలుకు చల్లి, అందమైన ముగ్గులు పెడితే ఆ లోగిల్లో అందమే వేరుగా ఉండేది. అంతలా ఆ ఇంటికి కళ వచ్చేది. అందుకే ఒకప్పుడు పల్లెల్లో కనిపించే ఇంటి మట్టిగోడలపై ఎర్రమట్టి అలికి, సున్నంతో ముచ్చటైన ముగ్గులు వేసుకోవడం కనిపించేంది. ఇంటి ముందర ఉండే అరుగులకు జాజుపూసి తెల్లటి సున్నంతో ముగ్గు పెడితే కొన్ని ఏండ్ల వరకు ఉండేవి.

మోడ్రన్ మస్తు మస్తు..

అనేక సంప్రదాయాలు, సంస్కృతులు కనుమరుగవుతున్నా, ముగ్గుకు మాత్రం ప్రాధాన్యత తగ్గడంలేదు. ఈ ముగ్గు శాస్త్రం దినదినం మగువల చేతుల్లో మరింత మెరుగుపడుతూనే ఉన్నది. ఒకప్పుడు నక్షత్రాలు పోలినట్లు సుద్దపిండితో పురుడు పోసుకున్న ముగ్గు, ఇపుడు కొత్త పుంతలు తొక్కుతున్నది. ఒకదానికి మించి మరొకటి, వేటికవే గొప్పగా కనిపిస్తున్నాయి. చుక్కల ముగ్గులు, రకరకాల డిజైన్ల రూపంలో ఆకట్టుకుంటున్నాయి. ఒక్కో ముగ్గు, ఒక్కో రకమైన కాన్సెప్ట్‌తో ఆవిష్కృతమై ఆధునికతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. నేటి యువతుల సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయి. సంప్రదాయ ముగ్గులను కొనసాగిస్తూనే కొత్త రకం ముగ్గులను సృష్టిస్తున్నారు నేటి తరం మగువలు. దేవుళ్లు, స్వాతంత్ర్యోద్యమకారుల రూపాలను, సంస్కృతీ సంప్రదాయాలను ముగ్ధ మనోహరమైన ముగ్గుల్లో ప్రతిబింబిస్తున్నారు. సంక్రాంతి వచ్చిందంటే వివిధ సంస్థలు రకరకాల ముగ్గులు, డిజైన్లను డెవలప్ చేసి, ప్రత్యేక సైట్లలో అందుబాటులో ఉంచుతున్నాయి. సంప్రదాయ ముగ్గును ప్రోత్సహించేందుకు పోటీలు కూడా నిర్వహిస్తున్నాయి. విజేతలకు మంచి బహుమతులు అందిస్తూ మన ప్రాచీన సంస్కృతిని, కళను పరిరక్షిస్తున్నాయి. వీటిస్ఫూర్తితో నేటి ఆధునిక మహిళలు వారి అభిరుచులు, ఆలోచనలకనుగుణంగా కొత్త కొత్త రంగవల్లులకు రూపం పోస్తున్నారు. ఎక్కడ పోటీలు నిర్వహించినా పెద్ద సంఖ్యలో పాల్గొని, తమకున్న ఇష్టాన్ని చాటుతున్నారు.

చెరగని హరివిల్లు..

పాతికేళ్లలో పట్టణీకరణ, నగరీకరణ పెరిగింది. అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చింది. జనారణ్యంలో ఇరుకిరుకుగా బతకాల్సి వస్తున్నది. నాడు ఎవరింటి ముందు చూసినా విశాలంగా వాకిలి కనిపించినా, నేడు బైక్ పార్కింగ్‌కే చోటు కష్టమవుతున్నది. అద్దెకుండే వారికైతే అదీ గగనమే అవుతున్నది. నగరాల్లోనే కాదు, పల్లెటూళ్లలోనూ ఇదే పరిస్థితి. ముగ్గులకు జానెడు స్థలం కూడా దొరకడం లేదు. అయినా ముగ్గు చెదరడం లేదు. ఇంటి ముందు ఉండే గచ్చుపై పశువుల పేడతో కల్లాపి చల్లేందుకు కుదరకపోయినా, నీళ్లతో శుభ్రం చేసి, చాక్‌పీస్‌లతో ముగ్గులు వేస్తున్నారు. కొందరైతే చెరిగిపోని విధంగా రంగులతో రంగవల్లులు వేయిస్తున్నారు. ఇంటిలోపల ముగ్గురాళ్లతోగానీ, సుద్దరాళ్లతో గానీ వేస్తున్నారు. కొందరైతే కొంతకాలం పాటు ఉండేలా పెయింట్‌తో ముగ్గుల డిజైన్లు వేయిస్తున్నారు. కానీ, ఆ ముగ్గు సంస్కృతిని మాత్రం మరిచిపోవడం లేదు.

అనేక ప్రయోజనాలు..

ముగ్గు వల్ల అనేక ప్రయోజనాలుంటాయని మన పెద్దలు చెబుతుంటారు. హేమంత రుతువులో సూర్యుడు భూమికి దూరంగా ఉండడం వల్ల వాతావరణం చల్లగా ఉండి క్రిమికీటకాలు, వ్యాధులు ప్రబలే ప్రమాదముంటుంది. ఇంటి ముంగిళ్లలో ఆవు పేడతో అలుకుచల్లి, సుద్ద లేదా తెల్లపిండితో ముగ్గులు వేయడం వల్ల, ఒక రసాయనిక ప్రక్రియ జరిగి ఆరోగ్యానికి మేలు చేసే ఒకరకమైన వాయువు వెలువడుతుంది. దీని ద్వారా క్రిమికీటకాలు దరిచేరవు. ఇంకా ముగ్గులు వేయడం వెనుక శాస్త్రీయ, ఆరోగ్య, ఆధ్యాత్మిక రహస్యాలు కనిపిస్తాయి.

ఆరోగ్య 'యోగ'ం..

మహిళలు వంగి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది. తామెప్పుడో విన్న, చూసిన ముగ్గును గుర్తుకు తెచ్చుకుని వేయడం వలన ధారణ శక్తి పెరుగుతుంది. ముగ్గుల గురించి ఒకరితో ఒకరు చర్చించుకోవడం వల్ల ఇరుగు పొరుగుతో స్నేహం బలపడుతుంది. ప్రశాంత వాతావరణంలో ఏకాగ్రతతో శ్వాసను నియంత్రిస్తూ, వివిధ భంగిమల్లో కూర్చుని ముగ్గులు వేయడం యోగా సాధనే అని యోగా గురువులు చెబుతున్నారు. త్రికోణాసనం, పాదహస్తాసనం, మూలాసనం, పాశాసనం లాంటి భంగిమల్లో కూర్చొని రంగవల్లులు వేయడం ద్వారా యోగా చేసినట్లేనని పేర్కొంటున్నారు.

మనస్తత్వాలు..

వేసే ముగ్గులను బట్టి మహిళల మనస్తత్వాలు తెలుసుకోవచ్చని చెబుతున్నారు మానసిక శాస్త్రవేత్తలు! ముగ్గు గీతలు సన్నగా ఉంటే వారు పొదుపరులనీ, అందానికి ప్రాధాన్యత ఇస్తారనీ, గీతలు దొడ్డుగా ఉంటే వారు నిష్కల్మశ మనస్తత్వం ఉంటుందని అంటున్నారు. లతలు, తీగలు, పూలు, జంతువుల ముగ్గులు వేసే వారు స్నేహ శీలురనీ, ప్రకృతి ప్రేమికులనీ, హాస్య చతురులని చెబుతారు. సూర్యుడు, చంద్రుడు, తామరపూలు తదితర ముగ్గులు వేసే వారు సంప్రదాయాన్ని ఇష్టపడుతారని అంటున్నారు.





ముగ్గులతో వ్యాయామం..



ముగ్గులు వేయడం వల్ల ఇంటికి శోభ రావడమే కాకుండా మహిళలకు, యువతులకు మంచి వ్యాయామం అవుతుంది. చేతులను అటూ, ఇటూ కదుపుతూ వేస్తుండడం వల్ల శారీరక శ్రమ అవుతుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

- రేణుక, కరీంనగర్

ఇళ్లంతా అందమే..



ప్రతి రోజూ ముగ్గులు వేస్తే ఇంటి ఆవరణ అంతా అందంగా కనబడుతుంది. ఇక సంక్రాతి పండుగ రోజుల్లో ప్రతి రోజూ తీరొక్క రంగులతో ముగ్గులు వేసి వాకిళ్లను నింపేస్తాం. ముగ్గులతోనే పండుగ వాతావరణం కనబడుతుంది.

- శ్రీలత, కరీంనగర్

మహిళలకు ప్రత్యేకం..



సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగే. పండుగ రోజుతో పాటు మరో రెండు రోజులు ఇంటి పరిసరాలంతా ముగ్గులతో నింపివేస్తాం. మిగతా పండుగల కంటే సంక్రాంతి మహిళలకు ప్రత్యేకం. విద్యార్థులు, యువతులు ఈ పండుగ కోసం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారు.

-ప్రతిభ, కరీంనగర్

వారం ముందు నుంచే..



సంక్రాంతి పండుగ దగ్గరకు వస్తుందంటే ముగ్గులపై ఆసక్తి పెరుగుతుంది. పేపర్లో వచ్చే ముగ్గులతో పాటు ముగ్గుల పుస్తకాల నుంచి సేకరిస్తాం. వాకిలికి సరిపడే ముగ్గులను ఎంచుకొని వేస్తాం. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే ముగ్గులను ఎక్కువగా వేస్తుంటాం.

- స్వర్ణ, కరీంనగర్

సంక్రాంతి గుర్తు చేస్తుంది..



ముగ్గులతో మన సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు చెప్పచ్చు. ఇప్పటి తరం మహిళలు ప్రతిరోజూ ముగ్గులు వేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపడం లేదు. అమ్మమ్మలు, తాతయ్యలు పండుగల విశిష్టతపై నేటి తరం వారికి అవగాహన కల్పించాలి. సంవత్సరంలో మూడు రోజులైనా మన సంప్రదాయాలను సంక్రాంతి పండుగ గుర్తు చేస్తుంది.

- భూలక్ష్మి, కరీంనగర్

పండుగల విశిష్టత చెప్పాలి..



పండుగల విశిష్టతను నేటితరం వారికి అవగాహన కల్పించాలి. భారతదేశం అంటే సంస్కృతీ సంప్రదాయాలకు నిలయం. పండుగల సందర్భంలోనైనా యువతరానికి వాటి ప్రాముఖ్యత వివరించాలి.

- మంజుల, కరీంనగర్

సండే స్పెషల్

లోగిళ్లలో హరివిల్లు!

అతివల మునివేళ్లలోంచి జాలువారే ముత్యాల ముగ్గులు

- సప్తవర్ణాలతో శోభిల్లే వాకిళ్లు
- తెలుగింట ముచ్చటగొలిపే రంగవల్లులు
- ముగ్గు శాస్త్రం కొత్త పుంతలు
- ఆధునికత రంగరించుకొని నయా డిజైన్లు
- సంక్రాంతి సంబురాల్లో ప్రత్యేకం
- ప్రత్యేక పోటీలు.. అతివల ఉత్సాహం











తెలుగిళ్లలో ముగ్గుకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నది. కోడికూతలతో నిద్రలేచి, వాకిలూడ్చి, కల్లాపి చల్లి వాకిట్లో రంగవల్లులు వేయడం అనాదిగా వస్తున్నది. ముగ్గుకు పల్లే పట్నం అనే తేడా లేదు. పేదా ధనికా బేధం అంతకన్నా లేదు. మగువల మునివేళ్ల నుంచి జాలువారి అవనిపై హరివిల్లు ఆవిష్కృతమవుతుంది. ఆ ఇంటికి కొత్త అందం తెస్తుంది. సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇల్లూ ఓ ముగ్గుల పూదోటను తలపిస్తుంది. నిజం చెప్పాలంటే.. నాటికి నేటికి ముగ్గు ప్రాధాన్యత మరింత పెరిగింది. ఒకప్పుడు సుద్దతో మాత్రమే వేసుకునే ముగ్గు ఇపుడు రకరకాల రంగులతో శోభిల్లుతున్నది.

దేశమంతటా సంప్రదాయం..

మన ప్రాచీన కళ అయిన ముగ్గు హిందూ ఆచార వ్యవహారాల్లో మమేకమై పోయింది. దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాల్లో దర్శనమిస్తుంది. ఒక్కో చోట ఒక్కో రకంగా కనిపిస్తుంది. కొన్ని ప్రాంతాల్లో ఇంటి గోడలను ఎర్రమట్టితో అలికి వాటి మీద చక్కటి పువ్వులు, ఆకుల ఆకారంలో ముగ్గులు పెడతారు. కొన్ని ఆటవిక తెగల వారైతే రకరకాల ఆకులను ఎండగట్టి తయారు చేసిన పొడులను రాయి ముగ్గులో కలిపి పరిసరాల్లో ముగ్గులు పెట్టుకుంటారు. ఈ విధంగా చేయడం వల్ల విష కీటకాలు, పాములు, తేళ్ల వంటివి ఆ పరిసరాల్లోకి రావని వారు నమ్ముతారు. ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గును చావోక అని పిలుస్తారు. ముగ్గులతో అలంకరించిన ఇంటిని అదృష్టం వరిస్తుందనీ, ముగ్గులు వేసినవారికి శుభాలు కలుగుతాయని వీరు విశ్వసిస్తారు. వీరు బియ్యపు పిండితో లేదా తెలుపు రంగు దుమ్ముపొడితో తమ ఇళ్లల్లో ముగ్గులు వేస్తారు. ఇక మహారాష్ట్రలో ఇండ్ల ద్వారాల మీద ముగ్గులతో అలంకరిస్తారు. కేరళలో ఓనం పండుగ సమయంలో పది రోజుల పాటు ఇండ్లలో తప్పని సరిగా రంగవల్లులు వేస్తారు. బియ్యం పిండి, సుద్ద ముక్కలతో ఇంటి అరుగుల మీద కూడా వేసుకుంటారు. ముగ్గులు వేసేటప్పుడు అందులో శంఖపు ఆకారం, చక్రం ఆకారం ఉండేలా చూస్తారు. రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా ముగ్గును ఒక కళగా భావిస్తారు. మన తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కేరళ, కర్నాటక వంటి దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రాధాన్యత ఇస్తారు.

ఇదీ చరిత్ర..

హిందూ సంప్రదాయంలో ముగ్గులకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పూజలు, శుభకార్యాలు జరిగినప్పుడు రంగవల్లులు వేయడం మన పూర్వీకుల నుంచి వస్తున్నది. ఆర్యభట్ట ఖగోళ శాస్త్రాన్ని అధ్యయనం చేసి వాటిని ముగ్గుల రూపంలో నేల మీద చిత్రీకరించినట్లు ఆధారాల ద్వారా తెలుస్తున్నది. తర్వాత వచ్చిన మరి కొందరు ఖగోళ శాస్త్రజ్ఞులు కూడా ఇదే పద్ధతిలో ఆనాటి ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారట! హరప్పా, మొహంజోదారో, సింధు నాగరికత కాలంలో ముగ్గులు ఉన్నట్లు, ఈ కాలంలో జీవించిన వాళ్లు గుహల్లో ఉన్న రంగురాళ్లను సున్నం పిండి రూపంలో కొట్టి, పనిముట్లు, పాత్రలు, ఆయుధాలు తయారు చేసుకున్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఇదే సందర్భంలో మిగిలిన రాళ్లపిండితో తాము నివసించే గుహల్లో గోడలపై చిత్రాలను, జంతువుల బొమ్మలను గీశారనీ, నలుపు, తెలుపు, ఎరుపు, పసుపు రంగులతో చిత్రించిన చిత్రాలు చారిత్రక ఆధారాలుగా లభించాయని పేర్కొంటున్నారు. యజ్ఞయాగాదుల్లో ముగ్గులకు ప్రత్యేక స్థానం కనిపిస్తుంది. పూర్వం పురోహితులు రంగవల్లి వ్రతం నిర్వహించే వారట! ముగ్గులో తాంత్రిక శక్తి దాగి ఉందని కొందరంటే, ముగ్గుల అల్లికలో రహస్య భాష కూడా ఉందని మరి కొందరు భావిస్తుంటారు. గృహ, ఆలయ వాస్తు, ఖగోళ రహస్యాలు కూడా అందులో దాగి ఉన్నట్లు ముగ్గును లోతుగా అధ్యయనం చేసిన ఇంకొందరు వాదిస్తుంటారు.

శుభాలకు సూచిక..

ఇపుడంటే అన్నీ గ్యాస్ పొయ్యిలే వాడుకలోకి వచ్చాయిగానీ, మట్టి పొయ్యిల కాలంలో వాటిని అలికి ముగ్గు పెట్టనిదే వంట చేసేవారు కాదు. మట్టిపొయ్యిలపై వంట చేసుకునే వారు ఇప్పటికీ ఇంతే. వాకిళ్లు ఊడ్చి, అలుకు చల్లిందంటే అక్కడ ముగ్గు వేయాల్సిందే. ఇపుడు వాకిళ్లన్నీ గ్రానైట్ రాళ్లతో నిండినా నీళ్లు చల్లి ముగ్గులు వేసే ఆనవాయితీ మాత్రం మహిళలు మరువలేదు. అది పల్లె అయినా, పట్టణమైనా ప్రతి హిందూ ఇంటి లోగిళ్లలో పొద్దు పొడుపునకు ముందే ముగ్గులు వేస్తారు. ఇంటి ఎదుట ముగ్గు వేయడం అంటే తమ ఇంటికి దేవతలను ఆహ్వానించడమని విశ్వసిస్తారు. ముగ్గుల వెనక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మికమైన అనేక రహస్యాలు, అర్థాలు, పరమార్థాలు, నమ్మకాలు, మూఢనమ్మకాలు కనిపిస్తాయి. దృష్టి దోషం తొలగడానికి, భూత ప్రేతాత్మలు ఇంటివైపు రాకుండా ఉండడానికి కూడా రకరకాల ముగ్గులను ఇంటి ఆవరణలో చెరిగి పోకుండా వేసుకునే వారు ఉన్నారు. ఇంట్లో ఏదైనా అశుభం జరిగినపుడు తప్పితే ప్రతి రోజూ ఇంటి ముందు ముగ్గులు వేసేవారు. ఇంకా సందర్భాలను బట్టి లతలు, పువ్వులు, తీగలు, ఓం, స్వస్తిక్, పీట, రథం, ఇలా రకరకాల ముగ్గులు వేసుకోవడం మన భారతీయులు తమ సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. దేవాలయాల్లో కొలువైన దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు కూడా రకరకాల ముగ్గులు వేస్తుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని వర్గాలకు సంబంధించిన వారంతా దేవుని పట్నాలు వేసుకోవడం ఆచారంగా వస్తున్నది. ఈ సందర్భంలో పసుపు, కుంకుమ కలిపిన బియ్యంతో వేసే ముగ్గులు చూడముచ్చటగా ఉంటాయి. శ్రీ మహాలక్ష్మికి ప్రతి రూపంగా భావించే శ్రీచక్రం కూడా ముగ్గే! పెండ్లిలో బియ్యంతోపోసే పోలు కూడా ఒక ముగ్గే! కొత్త ఇల్లు కట్టుకోవాలన్నా వాస్తు శాస్త్రం ప్రకారం ముగ్గు పోసుకునే ప్రారంభిస్తారు. గృహ ప్రవేశంలో ఖగోళ శాస్త్రానికి అనుగుణంగా కడపలకు పసుపు, కుంకుమతో బొట్లు పెట్టుకుంటారు. ఇలా చెప్పుకుంటూ పోతే ముగ్గు అనేది హిందూ సంస్కృతిలో భాగమై ఇప్పటికీ సజీవంగా నిలుస్తున్నది.







సంక్రాంతి స్పెషల్..

ముగ్గు దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల ఆచార వ్యవహారాలను బట్టి కొనసాగుతున్నా, తెలుగురాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వచ్చిందంటే దాని ప్రత్యేకతే వేరు. కార్తీక మాసం నుంచి సంక్రాంతి వరకు అతివలు తమ లోగిళ్లను రకరకాల ముగ్గులతో నింపేస్తుంటారు. సంక్రాంతి నెల ప్రారంభమైన తర్వాత సాధారణ రోజుల కంటే ముగ్గులు వేయడంలో ప్రత్యేకత చూపుతారు. పల్లె, పట్నం అనే తేడా లేకుండా మహిళలు, యువతులు ముగ్గులు వేసేందుకు ఆరాటపడుతుంటారు. సంక్రాంతి జరిగే మూడు రోజులైతే తెలుగు లోగిళ్లలో హరివిల్లుల్లాంటి ఆకర్షణీయమైన ముగ్గులను ఆవిష్కరిస్తారు. కోడికూయక ముందే లేచి, వాకిళ్లు ఊడ్చి, కల్లాపి చల్లి, వాకిళ్లను సప్తవర్ణాలతో ముంచేస్తారు. పిల్లలు, పెద్దలనే తేడా లేకుండా ఇష్టంతో ముగ్గులు వేస్తారు. పూర్తయ్యాక వాటిని చూసి, ఇతరులకు చూపి మురిసి పోతారు. సంక్రాంతి ముగ్గుల్లో ఆవు పేడతో తయారు చేసే గొబ్బెమ్మలను పసుపు, కుంకుమతో అలంకరించి నవ ధాన్యాలను ముగ్గు మధ్యన ఉంచుతారు. ఇది ఒక్క మన తెలుగు సంప్రదాయంలో మాత్రమే కనిపిస్తుంది. సంక్రాంతి పర్వదినాల్లో మాత్రమే ఈ సందడి నెలకొంటుంది.

కొత్త కళ..

ఒకప్పుడైతే ప్రతి పల్లెలో ఎన్నో పూల చెట్లు కనిపించేవి. ముఖ్యంగా ఇంటి ఆవరణలో గోరింట, గన్నేరు, పోకబంతి, చామంతి, బంతి, రుద్రాక్ష, మల్లే, మందారం, నంది వర్ధనం లాంటి రకరకాల మొక్కలుండేవి. వీటి మధ్య ఉండే వాకిలి ప్రతి రోజూ ఊడ్చి, అలుకు చల్లి, అందమైన ముగ్గులు పెడితే ఆ లోగిల్లో అందమే వేరుగా ఉండేది. అంతలా ఆ ఇంటికి కళ వచ్చేది. అందుకే ఒకప్పుడు పల్లెల్లో కనిపించే ఇంటి మట్టిగోడలపై ఎర్రమట్టి అలికి, సున్నంతో ముచ్చటైన ముగ్గులు వేసుకోవడం కనిపించేంది. ఇంటి ముందర ఉండే అరుగులకు జాజుపూసి తెల్లటి సున్నంతో ముగ్గు పెడితే కొన్ని ఏండ్ల వరకు ఉండేవి.

మోడ్రన్ మస్తు మస్తు..

అనేక సంప్రదాయాలు, సంస్కృతులు కనుమరుగవుతున్నా, ముగ్గుకు మాత్రం ప్రాధాన్యత తగ్గడంలేదు. ఈ ముగ్గు శాస్త్రం దినదినం మగువల చేతుల్లో మరింత మెరుగుపడుతూనే ఉన్నది. ఒకప్పుడు నక్షత్రాలు పోలినట్లు సుద్దపిండితో పురుడు పోసుకున్న ముగ్గు, ఇపుడు కొత్త పుంతలు తొక్కుతున్నది. ఒకదానికి మించి మరొకటి, వేటికవే గొప్పగా కనిపిస్తున్నాయి. చుక్కల ముగ్గులు, రకరకాల డిజైన్ల రూపంలో ఆకట్టుకుంటున్నాయి. ఒక్కో ముగ్గు, ఒక్కో రకమైన కాన్సెప్ట్‌తో ఆవిష్కృతమై ఆధునికతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. నేటి యువతుల సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయి. సంప్రదాయ ముగ్గులను కొనసాగిస్తూనే కొత్త రకం ముగ్గులను సృష్టిస్తున్నారు నేటి తరం మగువలు. దేవుళ్లు, స్వాతంత్ర్యోద్యమకారుల రూపాలను, సంస్కృతీ సంప్రదాయాలను ముగ్గ మనోహరమైన ముగ్గుల్లో ప్రతిబింబిస్తున్నారు. సంక్రాంతి వచ్చిందంటే వివిధ సంస్థలు రకరకాల ముగ్గులు, డిజైన్లను డెవలప్ చేసి, ప్రత్యేక సైట్లలో అందుబాటులో ఉంచుతున్నాయి. సంప్రదాయ ముగ్గును ప్రోత్సహించేందుకు పోటీలు కూడా నిర్వహిస్తున్నాయి. విజేతలకు మంచి బహుమతులు అందిస్తూ మన ప్రాచీన సంస్కృతిని, కళను పరిరక్షిస్తున్నాయి. వీటిస్ఫూర్తితో నేటి ఆధునిక మహిళలు వారి అభిరుచులు, ఆలోచనలకనుగుణంగా కొత్త కొత్త రంగవల్లులకు రూపం పోస్తున్నారు. ఎక్కడ పోటీలు నిర్వహించినా పెద్ద సంఖ్యలో పాల్గొని, తమకున్న ఇష్టాన్ని చాటుతున్నారు.

> **ముగ్గు..** ఆడపడుచుల మునివేళ్లలోంచి జాలువారుతుంది! వాకిళ్లలో వర్ణరంజితమవుతుంది! తెలుగింట రంగుల పూదోటను తలపిస్తుంది! ముఖ్యంగా సంకాంత్రి పండుగకు సరికొత్త శోభను తెస్తుంది! అందుకే ఈ ముగ్గు నేటికీ ముచ్చట గొలుపుతున్నది! నేడు ఆధునికతతో జత కలిసి కొత్త పుంతలు తొక్కుతున్నది! ఒక్క వాకిళ్లకే పరిమితం కాకుండా మరెన్నో వస్తువులకు డిజైన్లుగా మారి ఆకర్షిస్తున్నది!
>
> - కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

చెరగని హరివిల్లు..

పాతికేళ్లలో పట్టణీకరణ, నగరీకరణ పెరిగింది. అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చింది. జనారణ్యంలో ఇరుకిరుకుగా బతకాల్సి వస్తున్నది. నాడు ఎవరింటి ముందు చూసినా విశాలంగా వాకిలి కనిపించినా, నేడు బైక్ పార్కింగ్‌కే చోటు కష్టమవుతున్నది. అద్దెకుండే వారికైతే అదీ గగనమే అవుతున్నది. నగరాల్లోనే కాదు, పల్లెటూళ్లలోనూ ఇదే పరిస్థితి. ముగ్గులకు జానెడు స్థలం కూడా దొరకడం లేదు. అయినా ముగ్గు చెదరడం లేదు. ఇంటి ముందు ఉండే గచ్చుపై పశువుల పేడతో కల్లాపి చల్లేందుకు కుదరకపోయినా, నీళ్లతో శుభ్రం చేసి, చాక్‌పీస్‌లతో ముగ్గులు వేస్తున్నారు. కొందరైతే చెరిగిపోని విధంగా రంగులతో రంగవల్లులు వేయిస్తున్నారు. ఇంటిలోపల ముగ్గురాళ్లతోగానీ, సుద్దరాళ్లతో గానీ వేస్తున్నారు. కొందరైతే కొంతకాలం పాటు ఉండేలా పెయింట్‌తో ముగ్గుల డిజైన్లు వేయిస్తున్నారు. కానీ, ఆ ముగ్గు సంస్కృతిని మాత్రం మరిచిపోవడం లేదు.

అనేక ప్రయోజనాలు..

ముగ్గు వల్ల అనేక ప్రయోజనాలుంటాయని మన పెద్దలు చెబుతుంటారు. హేమంత రుతువులో సూర్యుడు భూమికి దూరంగా ఉండడం వల్ల వాతావరణం చల్లగా ఉండి క్రిమికీటకాలు, వ్యాధులు ప్రబలే ప్రమాదముంటుంది. ఇంటి ముంగిళ్లలో ఆవు పేడతో అలుకుచల్లి, సుద్ద లేదా తెల్లపిండితో ముగ్గులు వేయడం వల్ల, ఒక రసాయనిక ప్రక్రియ జరిగి ఆరోగ్యానికి మేలు చేసే ఒకరకమైన వాయువు వెలువడుతుంది. దీని ద్వారా క్రిమికీటకాలు దరిచేరవు. ఇంకా ముగ్గులు వేయడం వెనుక శాస్త్రీయ, ఆరోగ్య, ఆధ్యాత్మిక రహస్యాలు కనిపిస్తాయి.

ఆరోగ్య 'యోగ'ం..

మహిళలు వంగి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది. తామెప్పుడో విన్న, చూసిన ముగ్గును గుర్తుకు తెచ్చుకుని వేయడం వలన ధారణ శక్తి పెరుగుతుంది. ముగ్గుల గురించి ఒకరితో ఒకరు చర్చించుకోవడం వల్ల ఇరుగు పొరుగుతో స్నేహం బలపడుతుంది. ప్రశాంత వాతావరణంలో ఏకాగ్రతతో శ్వాసను నియంత్రిస్తూ, వివిధ భంగిమల్లో కూర్చుని ముగ్గులు వేయడం యోగా సాధనే అని యోగా గురువులు చెబుతున్నారు. త్రికోణాసనం, పాదహస్తాసనం, మూలాసనం, పాశాసనం లాంటి భంగిమల్లో కూర్చొని రంగవల్లులు వేయడం ద్వారా యోగా చేసినట్లేనని పేర్కొంటున్నారు.

మనస్తత్వాలు..

వేసే ముగ్గులను బట్టి మహిళల మనస్తత్వాలు తెలుసుకోవచ్చని చెబుతున్నారు మానసిక శాస్త్రవేత్తలు! ముగ్గు గీతలు సన్నగా ఉంటే వారు పొదుపరులనీ, అందానికి ప్రాధాన్యత ఇస్తారనీ, గీతలు దొడ్డుగా ఉంటే వారు నిష్కల్మశ మనస్తత్వం ఉంటుందని అంటున్నారు. లతలు, తీగలు, పూలు, జంతువుల ముగ్గులు వేసే వారు స్నేహ శీలురనీ, ప్రకృతి ప్రేమికులనీ, హాస్య చతురులని చెబుతారు. సూర్యుడు, చంద్రుడు, తామరపూలు తదితర ముగ్గులు వేసే వారు సంప్రదాయాన్ని ఇష్టపడుతారని అంటున్నారు.





మహిళలకు ప్రత్యేకం..



సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగే. పండుగ రోజుతో పాటు మరో రెండు రోజులు ఇంటి పరిసరాలంతా ముగ్గులతో నింపివేస్తాం. మిగతా పండుగల కంటే సంక్రాంతి మహిళలకు ప్రత్యేకం. విద్యార్థులు, యువతులు ఈ పండుగ కోసం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారు.

-ప్రతిభ, కరీంనగర్

వారం ముందు నుంచే..



సంక్రాంతి పండుగ దగ్గరకు వస్తుందంటే ముగ్గులపై ఆసక్తి పెరుగుతుంది. పేపర్లో వచ్చే ముగ్గులతో పాటు ముగ్గుల పుస్తకాల నుంచి సేకరిస్తాం. వాకిలికి సరిపడే ముగ్గులను ఎంచుకొని వేస్తాం. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే ముగ్గులను ఎక్కువగా వేస్తుంటాం.

- స్వర్ణ, కరీంనగర్

సంక్రాంతి గుర్తు చేస్తుంది..



ముగ్గులతో మన సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు చెప్పచ్చు. ఇప్పటి తరం మహిళలు ప్రతిరోజూ ముగ్గులు వేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపడం లేదు. అమ్మమ్మలు, తాతయ్యలు పండుగల విశిష్టతపై నేటి తరం వారికి అవగాహన కల్పించాలి. సంవత్సరంలో మూడు రోజులైనా మన సంప్రదాయాలను సంక్రాంతి పండుగ గుర్తు చేస్తుంది.

- భూలక్ష్మి, కరీంనగర్

పండుగల విశిష్టత చెప్పాలి..



పండుగల విశిష్టతను నేటితరం వారికి అవగాహన కల్పించాలి. భారతదేశం అంటే సంస్కృతీ సంప్రదాయాలకు నిలయం. పండుగల సందర్భంలోనైనా యువతరానికి వాటి ప్రాముఖ్యత వివరించాలి.

- మంజుల,కరీంనగర్



ముగ్గులతో వ్యాయామం..



ముగ్గులు వేయడం వల్ల ఇంటికి శోభ రావడమే కాకుండా మహిళలకు, యువతులకు మంచి వ్యాయామం అవుతుంది. చేతులను అటూ, ఇటూ కదుపుతూ వేస్తుండడం వల్ల శారీరక శ్రమ అవుతుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

- రేణుక, కరీంనగర్

ఇళ్లంతా అందమే..




ప్రతి రోజూ ముగ్గులు వేస్తే ఇంటి ఆవరణ అంతా అందంగా కనబడుతుంది. ఇక సంక్రాతి పండుగ రోజుల్లో ప్రతి రోజూ తీరొక్క రంగులతో ముగ్గులు వేసి వాకిళ్లను నింపేస్తాం. ముగ్గులతోనే పండుగ వాతావరణం కనబడుతుంది.

- శ్రీలత, కరీంనగర్

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ - పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI EXTREME టివోళి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
అంజలి - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
విశ్వనాథ్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
మెగా - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1..15, 4.15, 7.20 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM

PVR పివిఆర్ - పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM

Cinepolis సినీపోలిస్ - కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
Cinepolis సినీపోలిస్ - మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1..15, 8.00, 10.45

ASIAN రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా - కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస - దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర - సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ - మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ - తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్ - బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్ - బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ - మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
ASIAN రాధిక - కాప్రా
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
TIVOLI టివోళి - సికింద్రాబాద్
Cinepolis సినీపోలిస్ - కూకట్‌పల్లి
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinepolis సినీపోలిస్ - మల్కాజ్‌గిరి
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN M CUBE - అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
PVR పివిఆర్ - పంజాగుట్ట

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
Cinetown సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు అభినందనలు



శ్రీనివాస్‌తో రాజు, వేణు

చందుర్తి : ఇటీవలే ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను హైదరాబాద్ లోని ఆయన కార్యాలయం ఆవరణలో శనివారం టీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ కో-ఆర్డినేటర ఈర్లపల్లి రాజు కలిసి అభినందనలు తెలిపారు. విధులు విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. రాజు వెంట సనుగుల ఎంపీటీసీ మాదాసు వేణు, హైమద్, నేరళ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మల్యాల: మల్యాల మండలంలోని ఎక్స్‌రోడ్డు చౌరస్తా వద్ద ఎలాంటి పర్మిట్లు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్‌కు ఎలాంటి అనుమతులు, పర్మిట్లు లేకపోవడంతో వాహనాన్ని రెవెన్యూ అధికారులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పట్టుకున్న ట్రాక్టర్‌కు రెవెన్యూ ఉన్నతాధికారులు రూ.5వేల జరిమానా విధించారు.

వ్యాధులపై అవగాహన కల్పించాలి

- గ్రామాల్లో వ్యాధుల ప్రబలకుండా అవగాహన కల్పించాలి
- జిల్లా వైద్యాధికారి మారుతిరావు

వేములవాడ రూరల్ : గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి మారుతిరావు అన్నారు. శనివారం వేములవాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేములవాడ, చందుర్తి, బోయినపల్లి, కొదురుపాక, విలాసాగర్ పీహెచ్‌సీ పరిధిలోని సూపర్ వైజర్, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్‌ఎంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మారుతిరావు మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న ఎన్‌సీబీ సర్వే త్వరగా పూర్తి చేస్తే క్యాంపులను పెట్టవచ్చన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ తదితర వ్యాధులు ఎంతమందికి ఉన్నాయో ఈ సర్వేలో తెలుతుందన్నారు. దీంతో గ్రామాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసేందుకు సులభంగా ఉంటుందన్నారు. అలాగే పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. అనంతరం పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, వైద్యులు రేగులపాటి మహేశ్‌రావు, సుమన్ మోహన్‌రావు, రేణుక, ఆనంద్‌భాస్కర్‌తో పాటు సూపర్ వైజర్ బాలయ్యతో పాటు హెల్త్‌అసిస్టెంట్, ఏఎన్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో మారుతిరావు

నిర్వాసితులకు రూ.13.12 కోట్లు మంజూరు

బోయినపల్లి : మధ్యమానేరు జలాశయం కింద ముంపునకు గురవుతున్న భూముల నిర్వాసితులకు రూ.13 కోట్ల12 లక్షల 76వేల 322 పరిహారం ప్రభుత్వం మంజూరు చేసినట్లు డీఆర్‌వో శ్యాం ప్రసాద్‌లాల్ తెలిపారు. శనివారం 'నమస్తే'తో ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ మధ్యమానేరు ప్రాజెక్టు కింద మిగిలిన ఇళ్ల, భూముల నిర్వాసితులకు పరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. అందుకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసిందన్నారు. కొదురుపాకలోని రెండు ఇండ్లకు రూ.45 లక్షల 91,018, ఆలయానికి రూ.84లక్షల 51,723 మంజూరైనట్లు పేర్కొన్నారు. వరదవెల్లిలో మూడు ఇళ్లకు రూ.1 కోటి 5 లక్షల 88,51 కొదుముంజలో నాలుగు ఇళ్లకు రూ.78 లక్షల 41వెయ్యి 825, నీలోజిపల్లిలో ఓ ఇంటికి రూ.12 లక్షల 37వేల, 478, శాభాష్‌పల్లిలో 3 ఇళ్లకు రూ.9లక్షల 36వేల 666 మంజూరైనట్లు చెప్పారు. సకాలంలో పరిహారం చెల్లించకపోగా వాటికి వడ్డీ కింద రూ.96 లక్షల 41వేల 704, డిక్రెటల్ చార్జి కింద రూ.5లక్షల 32 వేల 14 చెల్లించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వరదవెల్లి, కొదురుపాక, కొడుముంజ, శాభాష్‌పల్లి, ధర్మారం(కోనరావుపేట), లక్ష్మీపూర్(గంభీరావుపేట), చందుర్తి, మల్యాల, మర్రిపల్లి (వేములవాడ) గ్రామాల్లోని 20 ఎకరాల 32 గుంటల భూమికి రూ.8 కోట్ల 26 లక్షల 67వేల 643 పరిహారం మంజూరుకాగా నిర్వాసితులకు అందించనున్నట్లు పేర్కొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


నగదును అందజేస్తున్న శేఖర్‌గౌడ్ దంపతులు

చందుర్తి : మండలంలోని మూడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన గుండ జ్యోతి-శేఖర్‌గౌడ్ దంపతులు రూ.30,116 విరాళంగా ఇచ్చారు. ఆలయ ఆవరణలో గ్రామ ప్రముఖుల సమక్షంలో దేవస్థానం చైర్మన్ గాజుల నారాయణకు నగదును అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొప్ప వెంకన్న, ఉప సర్పంచ్ బానాల రవీందర్ రెడ్డి, ఆలయ వైస్ చైర్మన్ పుల్కం మోహన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చిలుక అంజిబాబు, సంటి యేసుదాసు, పుల్కం రవి, ఆకుల హన్మండ్లు, మారం నర్సయ్య, వట్టిమల్ల మోహన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి


రికార్డులను పరిశీలిస్తున్న రాజేశం గౌడ్

చందుర్తి : వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పరిశీలకులు రాజేశం గౌడ్ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాల స్థితిగతులను, విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ నారాయణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలైన చదవడం, రాయడం, రాత లెక్కలు చేయడం లాంటివి నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఉపాధ్యాయులు అకుంఠిత దీక్షతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. శివకుమార్, పంజాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

- ఎంపీపీ వెంకటేశ్‌గౌడ్
- రైతులకు అవగాహన

వేములవాడ రూరల్ : రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని నమిలిగుండుపల్లి గ్రామంలో ప్రధానమంత్రి క్రిషి సంచాయి యోజన పథకంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సాగునీటిని వృథా చేయకుండా పంటలను సాగుచేయాలనీ, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తమ పొలాల వద్ద నీటి గుంటలు, బోర్ల రిచార్జి, సాగునీటి వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం సాగునీరు ఎలా పొదుపుగా వాడుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ షమీ నారఫీ, మండల వ్యవసాయాధికారి బండ సంతోష్, ఏపీవో ఆనంద్ రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్

క్రీడలతో మానసికోల్లాసం

కోనరావుపేట: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పన్నాల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో యువకులకు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. యువకులు క్రీడా పోటీల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడలతో పాటు గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం రూ.10 వేల విలువ గల దుస్తులను యువకులకు అందించారు. కార్యక్రమంలో యువ క్రీడాకారులు అనిల్, స్వామి, శ్రీనివాస్, భూమయ్య, రాకేశ్, సాగర్, మారుతి, రఘు, సాయి, సతీశ్, రాజు తదితరులున్నారు.


యువకులకు క్రీడా దుస్తులు అందజేసిన ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్

సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి

రుద్రంగి: సైన్స్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొండు రంగం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్, సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర విషయాలను బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం కృత్యం ద్వారా బోధన అనే పద్ధతి అనుసరించి విజ్ఞానశాస్త్ర విషయాలను ప్రయోగాల రూపంలో బోధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ గొడికార్ హిరోజ్, ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు రాజేందర్, కుమార్, స్వాతి, కృపారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన ఫౌండేషన్ సిబ్బంది

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

కోనరావుపేట : పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వైద్యులు డీసీరావు, ప్రమోద అన్నారు. శనివారం రాష్ట్రీయ బాల స్వస్థీయ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వట్టిమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరవన్నారు. చేతులను శుభ్రపరుచుకున్న తర్వాతే భోజనం చేయాలన్నారు. పాఠశాలలో శుభ్రతను పాటిస్తూ జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పలు జాగ్రత్తలు, సూచనలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం 80 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, సలాఉద్దీన్, శ్రీనివాస్, ఈగ శ్రీనివాస్, గంగాధర్, ఫార్మసిస్ట్ అర్చన, ఏఎన్‌ఎం అనురాధ తదితరులున్నారు.


విద్యార్థినులకు పరీక్షలు చేస్తున్న వైద్యుడు

మామిడిపల్లిలో 'స్వచ్ఛభారత్'

కోనరావుపేట : మండలంలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ యువకులు శనివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్త చెదారాన్ని తొలగించారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు నీటిని అందించారు. అంతేకాకుండా పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు జయ శ్రీ, ఉపాధ్యాయులు మురళి, రాజు, స్వరూప, అపర్ణ, భూదేవి, యువకులు అనిల్, స్వామి, వేణు, శ్రీనివాస్, సాగర్, రాకేశ్, రఘుచ సతీశ్, సాయి తదితరులు పాల్గొన్నారు

తండ్రి మందలించాడని..

- పురుగుల మందు తాగి యువకుడి బలవన్మరణం
- సిరిసిల్ల శివారులో ఘటన

సిరిసిల్ల క్రైం : తండ్రి మందలించాడని ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం సిరిసిల్లలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ముద్రకోల జయకుమార్ (22) అనే యువకుడు వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తున్నాడు. జయకుమార్‌కు చెవిటితోపాటు కాళ్లు ఎదుగుదల లేకపోవడంతో అంగవైకల్యంతో ఉన్నాడు. శుక్రవారం డీజిల్ క్యాన్ తీసుకురావడంతో ఎక్కడి నుంచి తీసుకువచ్చావంటూ జయకుమార్‌ను తండ్రి శ్రీనివాస్ మందలించాడు. ఇటు అంగవైకల్యం, తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురైన జయకుమార్ శుక్రవారం సాయంత్రం ఇంట్లోంచి వెళ్లాడు. సిరిసిల్లలోని శాంతి నగర్ శివారులో బైపాస్ రోడ్ పక్కన పాడు పడ్డ ఇంటిలో పురగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం అటుగా వెళ్తున్న స్థానికులకు మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకొని, గుర్తింపు కార్డుల ద్వారా జయకుమార్ మృతదేహంగా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకొని బోరున విలపించారు. మృతుడికి తండ్రి శ్రీనివాస్, తల్లి సంగీత, సోదరడు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. కాగా తల్లి గతంలోనే ప్రమాదంలో మృతి చెందగా, తండ్రి శ్రీనివాస్ రెండో వివాహం చేసుకోవడం గమనార్హం. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.



మృతిచెందిన జయకుమార్

నమ్మితే..

నట్టేట ముంచాడు !

- పత్తి తూకం, లెక్కల్లో మోసం
- రైతు నిలదీతతో వ్యాపారి కాళ్ల బేరం

వేములవాడ రూరల్: ఆరుగాలం శ్రమించి పండించిన పంటను రైతులు అమ్ముకునే క్రమంలో పత్తి వ్యాపారిని నమ్మి మోసపోతున్నారు. చదువురాని రైతులను ఆసరాగా చేసుకున్న పత్తి వ్యాపారులు లెక్కల్లో, తూకంలో మోసం చేస్తూ నట్టేటా ముంచుతున్నారు. నమ్ముకున్న పత్తి వ్యాపారి నట్టేట ముంచిన సంఘటన మండలంలోని శాత్రాజుపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఓ రైతు అదే గ్రామానికి చెందిన ఓ పత్తి వ్యాపారికి పత్తిని విక్రయించాడు. పత్తిలోడ్ చేసుకున్న వ్యాన్ వెంబడి రైతు రాకపోవడంతో ఇదే అదునుగా భావించిన వ్యాపారి వేములవాడలోని ఓ వే బ్రిడ్జి వద్ద కాంటా పెట్టాడు. పత్తిని డంప్ చేసిన తర్వాత తిరిగి వాహనాన్ని వేబ్రిడ్జి వద్ద కాంట పెట్టిన రశీదును తన దగ్గరే ఉంచారు. క్వింటాల్‌కు రూ.5 వేలు రేటుతో ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నట్లు మోసం చేశాడు. రైతు వద్ద 35.35 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా దానిని 24.50 క్వింటాళ్లు మాత్రమే అయినట్లు రైతుకు తెలిపారు. 8 క్వింటాళ్లకు పైగా పత్తిని తక్కువ చేసి రైతుకు చెప్పడంతో అనుమానం కలిగన రైతు రశీదు ఇవ్వాలని కోరగా డ్రైవర్ దుబాయి వెళ్లాడనీ, ఇస్తానని చెప్పాడు. పదిరోజులైన వ్యాపారి రశీదు ఇవ్వకపోవడంతో రైతు తన కొడుకుతో పత్తిని తూకం వేసిన వేబ్రిడ్జి వద్దకు వచ్చి పత్తి అమ్మిన రోజుతో పాటు వ్యాన్ నెంబర్ చెప్పడంతో వేబ్రిడ్జి నిర్వాహకుడు రశీదు ఇచ్చాడు. దీంతో దాదాపు 8 క్వింటాళ్ల పత్తి తక్కువగా వచ్చిందనీ, రూ.40 వేలను మోసం చేసేందుకు యత్నించాడు. దీంతో వ్యాపారిని నిలదీయగా తప్పు తనదేనని కాళ్లబేరానికి వచ్చాడు. ఇదే రైతుకు గతంలో లెక్కల్లో దాదాపు రూ.లక్ష వరకు తేడా రావడంతో ఇరువురి మధ్య గొడవ జరగగా రూ. లక్ష ఇచ్చాడు. మరోసారి పత్తి వ్యాపారి మోసం బయటపడటంతో మళ్లీ రైతుకు దగ్గరగా ఉండే వారితో చెప్పి డబ్బులు ఎక్కువగా ఇస్తాననీ చెప్పి విషయం బయటకు రాకుండా చూసుకున్నాడు. మోసం చేసిన వ్యాపారి గురించి గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

నేత కార్మికుడి హఠాన్మరణం

సిరిసిల్ల క్రైం : సిరిసిల్లలోని బీవైనగర్‌లో శనివారం నేత కార్మికుడు హఠాన్మరణం చెందాడు. బీవైనగర్‌కు చెందిన మేర్గు నాంపల్లి (60) మరమగ్గాలు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. యథావిధిగా రాత్రి వేళలో శుక్రవారం రాత్రి పనికి వెళ్లిన నాంపల్లి, శనివారం తెల్లవారుజామున పనిచేస్తున్న కార్ఖానాలో గుండెపోటుతో మృతి చెందాడు. నాంపల్లి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడికి భార్య అంజవ్వతో పాటు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గుడుంబా విక్రయిస్తే చర్యలు

- ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్
- గుడుంబా స్థావరాలపై దాడులు



బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

కోనరావుపేట: గుడుంబాను విక్రయించేవారిపై కఠిన చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామా లు, తండాలపై ఎక్సైజ్ స్టేషన్ ఎల్లారెడ్డిపేట పోలీసులు, అధికారుల ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వట్టిమల్ల హనుమాన్ తండా, నిమ్మపల్లి దేవునితండా, బావుసాయిపేట గోవిందారావు పల్లె తండా, లచ్చపేట తండాలపై విస్తృత దాడులు నిర్వహించామన్నారు. దాడుల్లో 2 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోగా 25 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. బాధ్యులైన వారిని విచారిస్తున్నట్లు వెల్లడించారు. ఎవరైనా నిషేధిత గుడుంబా విక్రయించినా, ముడి పదార్థాలు రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా తయారీ మానేసిన విక్రయదారులు, తయారీదారులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యామ్నాయ ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బావుసాయిపేటలో..

ప్రభుత్వ అనుమతి లేకుండా గ్రామాల్లో మద్యం దుకాణాలు నడిపినట్లయితే కఠిన చర్యలు తప్పవని సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. బావుసాయిపేట గ్రామంలో అనుమతి లేకుండా నడిపిస్తున్న బెల్టుషాపుపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో 9 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, నిర్వాహకురాలైన అన్నామేరీపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్ ఎల్లారెడ్డిపేట ఎస్ఐలు స్వప్న, భారతి, సిబ్బంది స్రవంతి, శ్రీనివాస్, రఘుకుమార్, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

మద్యం దుకాణాల్లో ఎస్ఐ తనిఖీలు

గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రమేశ్‌నాయక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని నాగారం, కనగర్తి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లోని మద్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి లేకుండా గ్రామాల్లో మద్యం అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బెల్టు షాపుల్లో దొరికే మద్యం సీసాలపై ఉన్న బ్యాచ్ నంబర్లను పరిశీలించి ఆ సీసాలు ఏవైన్స్‌కు చెందినవో గుర్తించి సదరు వైన్స్ యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయనవెంట జనార్దన్, శ్రీను ఉన్నారు.

పథకాలపై కళాజాతా

కోనరావుపేట: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై జిల్లా సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ కమ్మరి తిరుపతి కళాబృందం ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని కొలనూర్, మర్తనపేట గ్రామాల్లో కళాప్రదర్శన నిర్వహించారు. మర్తనపేట గ్రామంలో ఈనెల 9న నిత్యజనగణమన కార్యక్రమం ప్రారంభించేందుకు సర్పంచ్ తిరుపతి ఏర్పాట్లు చేయగా, కళాబృందం జాతీయ గీతాలాపనపై ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయతాభావం పెంపొందించేందుకు నిత్యజనగనమణ అవగాహనకు ఆటాపాటా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు రషీద్, తిరుపతి, మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు వన్నమనేని వంశీకృష్ణరావు, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గుగ్గిళ్ల పర్శరాములు, పూడురి సంజీవు, వంతడుపుల గణేశ్ గ్రామస్తులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

చందుర్తి : మండలంలోని లింగంపేట శివారులోని వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై శనివారం ఎస్ఐ మల్లేశం గౌడ్ వాహనాల తనిఖీ చేపట్టారు. వాహన యజమానుల నుంచి ఆర్సీ బుక్, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పొల్యూషన్, తదితర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వారికి జరిమాన విధించారు. త్రిబుల్ రైడింగ్‌తో పాటు హెల్మెట్ ధరించని వారికి కౌన్సెలింగ్, జరిమాన విధించారు.

30లోగా ‘భగీరథ’

బల్క్ వాటర్ ఇవ్వాలి

- 12 నుంచి అన్ని సెగ్మెంట్లలో ట్రయల్ రన్ నిర్వహించాలి
- సకాలంలో ఇంట్రావిలేజ్ పనులు పూర్తవ్వాలి
- ఎల్ఎండీ నుంచి 664 హాబిటేషన్లకు సరఫరా చేయాలి
- అధికారులకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశం
- మంత్రులు తుమ్మల, ఈటలతో కలిసి ఎల్ఎండీకాలనీలో సమీక్ష
- హాజరైన సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఎమ్మెల్యేలు
- యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: మిషన్ భగీరథ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలకు ఈ నెల 30లోగా బల్క్ వాటర్ అందించాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్, మిషన్ భగీరథ ఇంజినీర్లతో కలిసి ఎల్ఎండీ వద్ద నిర్మించిన మిషన్ భగీరథ రా వాటర్ కలెక్షన్ వెల్‌ను పరిశీలించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీకాలనీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మిషన్ భగీరథ పనుల ప్రగతిపై సంబంధిత ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎవరూ ఊహించని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మిషన్ భగీరథ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. రూ 21 వేల కోట్ల ఖర్చుతో రాష్ట్రంలోని 24 వేల ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పథకాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 12 నుంచి అన్ని సెగ్మెంట్లలో ట్రయల్‌రన్ కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని సెగ్మెంట్ల వారీగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఎల్ఎండీ నుంచి 664 హ్యాబిటేషన్లకు నీరు అందిస్తున్నామన్నారు. ఎల్ఎండీ వద్ద గల వాటర్ కలెక్షన్ వెల్‌లో ఈ నెల 15లోగా మోటారు పంపుల బిగింపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని 230 హ్యాబిటేషన్లకు జనవరి 22న బల్క్ వాటర్ ట్రయల్ రన్ నిర్వహిస్తామని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 291 హ్యాబిటేషన్లకు ఎల్ఎండీ నుంచి సరఫరా జరుగుతుందనీ, ఈ సెగ్మెంట్‌లో పెండింగ్‌లో ఉన్న 7-8 కిలో మీటర్ల పైప్‌లైన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అదనపు టీంలు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. ఈ నెల 25 న ట్రయల్ రన్ నిర్వహించాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని 133 హ్యాబిటేషన్లకు ఈ నెల 25న ట్రయల్ రన్ నిర్వహించాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని 56 హ్యాబిటేసన్లలో పనులు పూర్తయ్యాయనీ, ట్రయల్ రన్ కూడా నిర్వహించినట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 108 గ్రామాలకు తాగునీరు అందించేందుకు 8 కిలోమీటర్ల పైపులైన్ మిగిలి ఉందనీ, దానిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఈ నెల 25న ట్రయల్‌రన్ నిర్వహించాలని ఆదేశించారు. రామగుండం నియోజకవర్గంలోని 50 హ్యాబిటేషన్లకు నీరు అందించేందుకు 20న ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 151 హ్యాబిటేషన్లకు 25న ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో 468 హ్యాబిటేషన్లలో పనులు పూర్తయ్యాయనీ, 15న ట్రయల్ రన్ నిర్వహించాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గంలోని 163 హ్యాబిటేషన్లలో 25న ట్రయల్‌రన్ నిర్వహించాలన్నారు. డబ్బా సెగ్మెంట్లలో జనవరి 20 వరకు పనులు పూర్తి చేసి 22న ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. ట్రయల్ రన్‌లు నిర్వహించినపుడు సంబంధిత శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. గ్రామాలకు మిషన్ భగీరథ నీరు చేరిన తర్వాత ఇంట్రావిలేజ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త పైపులైన్ల నిర్మాణం ఓహెచ్ఎస్ఆర్‌లు కొత్త ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం మంజూరు ఇవ్వాలని సూచించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కొత్తగా జిల్లాలో మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమి కొత్త చట్టం ప్రకారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఈటల రాజేందర్ పరిశీలించారు.

యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

మిషన్ భగీరథ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అధికారులను ఆదేశించారు. సమీక్ష తర్వాత వచ్చిన ఆయన మిషన్ భగీరథ పనుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ నెలాఖరులోగా అన్ని సెగ్మెంట్లలో ట్రయల్ రన్స్ నిర్వహించి బల్క్ వాటర్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. పథకం రెండో దశలో చేపట్టిన అంతర్గత పైప్‌లైన్ల నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే వానాకాలంలోగా అన్ని గ్రామాలకు శుద్ధ జలాలను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్గత పనులు చేపట్టిన ఏజెన్సీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే పరిష్కరించాలని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు మంత్రి సూచించారు. నిరంతరం పనిచేసి అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలని అధికారులను కోరారు. సిద్దిపేటను ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పుట్ట మధు, దాసరి మనోహర్‌రెడ్డి, కే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కరీంనగర్ ఇన్‌చార్జి కలెక్టర్ శరత్, సీపీ కమలాసన్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఎన్‌సీ సురేందర్ రెడ్డి, ఎస్ఈ జగన్మోహన్‌రెడ్డి, ఎస్ఈలు అమరేంద్ర, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నెలాఖరులోగా మధ్యమానేరు పనులు పూర్తి చేయండి

- నిర్వాసితులందరికీ పరిహారం చెల్లించండి
- అధికారులకు మంత్రి హరీశ్ రావు ఆదేశం

బోయినపల్లి: నెలాఖరులోగా మధ్య మానేరు జలాశయం పనులు పూర్తి చేయాలని జిల్లా అధికారులను మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో ప్రాజెక్టు పనుల ప్రగతిపై కలెక్టర్, జేసీ, డీఆర్వోతోపాటు నీటి పారుదల శాఖ జిల్లా అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ మధ్యమానేరు జలాశయం ఇప్పటివరకు ఏ మేరకు పనులు జరిగాయి.. ఇంకా ఏమేం పనులు చేయాలో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. నిర్మాణపు పనులను నాణ్యతతో చేయాలని, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ నెలాఖరుల వరకు కచ్చితంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మధ్యమానేరు నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని కూడా చెల్లించాలన్నారు.


మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

నిర్వాసితులకు చెల్లించాల్సిన అన్ని ప్యాకేజీలను పూర్తి స్థాయిలో చెల్లించేలా అధికారులు వేగంగా పని చేయాలని కోరారు. పునరావాస కాలనీల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మధ్య మానేరు జలాశయం కింద పనులన్నిం టినీ ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలన్నారు. ఇంతకుముందు నిర్వాసితులు ఇంటి నిర్మాణానికి రూ.70 వేలు ఇవ్వగా.. ఇప్పుడు దానిని రూ.1.20 లక్షలకు పెంచుతున్నట్లు చెప్పారు. నిర్వాసితుల జాబితాలో వృత్తి మార్పిడి తప్పుగా నమోదు జరిగితే సరిచేయాలన్నారు. గెజిట్‌లో తప్పిపోయిన నిర్వాసితుల పేర్లను సరి చేసి నివేదికలు రూపొందించాలన్నారు. గతంలో గెజిట్‌లో వచ్చి ఏ కారణం చేతనైన పరిహారం చెల్లించని పక్షంలో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి నివేదికలు తయారు చేసుకోవాలని సిద్ధంగా ఉండాలన్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేయాలని దిశానిర్దేశం చేశారు.

గొప్ప క్షేత్రంగా ఎములాడ

- ఎమ్మెల్యే రమేశ్ బాబు

వేములవాడ, నమస్తేతెలంగాణ : వేములవాడ రాజన్న క్షేత్రంతో పాటు పట్టణాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారని ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన మంత్రితో శనివారం సమావేశమయ్యారు. ఆలయ పట్టణ అభివృద్ధి ప్రణాళికలు, స్థానిక ప్రజలకు నిరంతరం తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు రహదారులు, విద్య, వైద్యంతో పాటు ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి అంశాలపై ప్రత్యేక చర్చ జరిగిందన్నారు. ఇందులో వంద రోజుల కార్యాచరణకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. మహాశివరాత్రి జాతరను కూడా గతేడాదిలాగే అత్యంత వైభవంగా నిర్వహించేందుకు మంత్రి ఆదేశాలు జారీచేశారన్నారు. రాజన్న సన్నిధికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సాంస్కృతిక కళాకారులతో శివార్చనను నిర్వహించేందుకు రూ.50 లక్షల నిధుల మంజూరుకు కూడా మంత్రి ఆదేశించారన్నారు.


మంత్రి కేటీఆర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

జగదానందకారక..

వేములవాడ కల్చరల్: సంగీతామృతం కురిసిన ఉత్సవాల రోజు శ్రోతలు తమను తాము మైమరిచిపోయారు. సంగీత సుస్వరాలు రసజ్ఞులను ఉర్రూతలూగించాయి. లయబ్రహ్మ, నాద బ్రహ్మ, త్యాగరాజ స్వామివారి 65వ ఆరాధనోత్సవాలు రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌పై శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సంగీత ప్రపంచానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన నాదబ్రహ్మ త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో పలువురు సంగీత విద్వాంసుల కీర్తనలు, భక్తిసంగీతం అలరించాయి. ఉదయం 7 గంటలకు స్వస్తి పుణ్యాహవాచనంతో ప్రారంభం కాగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల, కళాశాల విద్యార్థుల నగర సంకీర్తన చేశారు. అనంతరం వేదికపై చౌటి లక్ష్మణ్ త్యాగరాజ స్వామి జీవిత విశేషాలు వివరించారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్, వేములవాడ నగర పంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ, వైస్ చైర్మన్ ప్రతాప రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉదయం 10:30కు గీత, కొరిడె నరహరి, బి.రేవతి, లత, పద్మలత, అనుపమ బృందం పంచరత్నాగానం ఆహూతులను ఆకట్టుకుంది. జగదానందకారక, దుడుకుగల నన్నేలుకోరా రామా, సాధించెనే, కనకనరుచిరా, ఎందరో మహానుభావులు అంటూ పంచరత్నాలు సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేశాయి. మధ్యాహ్నం 2:30కు హైదరాబాద్‌కు చెందిన సంగీతకళ భక్తిసంగీత విభావరి కార్యక్రమం, సాయంత్రం 4 గంటలకు సిద్దిపేటకు చెందిన పవన్‌కుమార్ భక్తిసంగీత విభావరి ఆనందడోలికల్లో ముంచేసింది. సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు చెందిన డి.వర్ధిని చేసిన శాస్త్రీయ సంగీత కచేరి, సాయంత్రం 6:30కు నిజామాబాద్‌కు చెందిన జ్ఞాన సరస్వతి ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల బృందం భక్తిసంగీత విభావరి ఆకట్టుకున్నాయి. సాయంత్రం 7:30కు హైదరాబాద్‌కు చెందిన రమణి సిద్ధి బృందం కూచిపూడి నృత్యప్రదర్శన, 8:30కు హైదరాబాద్‌కు చెందిన మద్దాలి ఉషాగాయత్రి బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన, రాత్రి 9:30కు హైదరాబాద్ త్యాగరాజ ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల వారి కూచిపూడి నృత్యప్రదర్శన అలరించాయి.

రాత్రి 10:30కు మధిర సుమిత్ర యూత్ అసోసియేషన్ పాదుకా పట్టాభిషేకం పౌరాణిక నాటక ప్రదర్శన ఆకట్టుకున్నాయి.


త్యాగరాజు చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

సంస్కృతీ సంప్రదాయాల్లో ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేక స్థానం ఉందని, దానిని కాపాడుకునేందుకు కృషి చేయాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ పిలుపునిచ్చారు. పాశ్చాత్య నాగరికతకు అలవాటు పడుతున్న యువత.. మన సంస్కృతీ సంప్రదాయలను మరిచిపోవద్దని, వేములవాడ రాజన్న ఆలయంలో ఇలాంటి సంగీత కార్యక్రమాలు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని వైస్‌చైర్మన్ ప్రతాప రామకృష్ణ అన్నారు.

రాజన్న ఈవో దూస రాజేశ్వర్ మాట్లాడుతూ గత 65 ఏళ్లుగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకతని, సంగీతప్రియులకు ఇది మంచి అవకాశంగా భావిస్తున్నామని, యువ సంగీత, సాహిత్య కళాకారులను ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

పురవీధుల్లో నగర సంకీర్తన..

ఆలయ స్థానాచార్యులు గోపన్నగారి శంకరయ్య ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగీతాభిమానులు త్యాగరాజస్వామి చిత్రపటంతో మేళతాళాల మధ్య, అర్చకుల వేదస్వస్తితో పురవీధుల గుండా నగర సంకీర్తన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో దూస రాజేశ్వర్, త్యాగరాజస్వామి ఉత్సవాల ఇన్‌చార్జ్ కొంటికర్ల రామయ్యశర్మ, వేములవాడ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ వంగళ గాయత్రీదేవి, ఉపన్యాసకులు మల్లారెడ్డి, తిరుపతి, భక్త్యార్, రమ, జ్యోతి,తిగుళ్ల శ్రీకాంత్, సంతోష్, సంగీతాభిమానులు తదితరులు పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న శ్రీజ్ఞానసరస్వతి సంగీత కళాశాల విద్యార్థులు

అలరించిన నృత్యవైభవం

వేములవాడ కల్చరల్ : త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా మొదటిరోజు రాత్రి నిజామాబాద్‌కు చెందిన శ్రీజ్ఞానసరస్వతి ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థుల కూచిపూడి నృత్యవైభవం ఆహూతులను ఆనందడోలికల్లో ముంచివేసింది. విద్యార్థుల బృందం గంటసేపు ప్రదర్శించినకూచిపూడి నృత్యం అలరించింది. నెమలికి నేర్పిన నడకలివీ.. అంటూ తమ కాలి అందెలతో కొందరు ముచ్చట గొల్పుతుంటే ప్రజలు మురిసిపోయారు. ఆలయ ఈవో దూస రాజేశ్వర్, ఏసీ ఉమారాణి, సంగీత, సాహిత్యప్రియులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న సంగీత కళాశాల విద్యార్థులు